
రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలను పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను




అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR: G.BUCHI REDDY 8125972476



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక






క్విక్ టుడే దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..
8125972476



మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 197 | శనివారం | 19-04- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8

MALKAJGIRI | Volume: 3 | Issue: 197 | Saturday | 19-04- 2026 | Price: ₹3/- | Pages: 8


# మహిళకు ఓటమి

## లోక్‌సభలో వీగిన రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు



- లోక్‌సభలో వీగిన రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు
- 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు దక్కని ఆమోదం
- మొత్తం ఓటింగ్‌లో 489 మంది హాజరు
- అనుకూలంగా 278.. వ్యతిరేకంగా 211 ఓట్లు
- రాజ్యాంగ సవరణకు అవసరమైన మద్దతు కరవు
- ఐక్యతను చాటుకున్న విపక్ష ఇండియా కూటమి
- మిగతా రెండు బిల్లులను వెనక్కి తీసుకున్న కేంద్రం
- ప్రధాని మోదీ ప్రభుత్వానికి తొలి పరాజయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్17:**
మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. లోక్‌సభలో సుదర్ఘ చర్చ అనంతరం బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో మూడొంతుల మెజార్టీని సాధించలేకపోయింది. ఈ బిల్లుతో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. బిల్లుకు అనుకూలంగా 278, వ్యతిరేకంగా 211 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓటింగ్‌లో 489 మంది పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు సవరణ బిల్లు అవసరమైన మెజారిటీ సాధించలేకపోయింది. దీనిపై శుక్రవారం లోక్‌సభలో జరిగిన ఓటింగ్ ప్రక్రియలో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. దీంతో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరమైన 326 ఓట్లను ఎన్డీఏ సాధించలేక పోయింది. దీంతో

మిగతా 2లో



## జాతీయ విపత్తును నివారించిన రోజు

- రాహుల్ నేతృత్వంలో విపక్షాలు ఐక్యత చాటాయి
- ఇందుకు సహకరించిన విపక్ష నేతలకు కృతజ్ఞతలు
- ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, ఏప్రిల్17:**
ఇవాళ జాతీయ విపత్తును నివారించిన రోజు అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య శక్తులు, ప్రతిపక్షాలు కలిసి జాతీయ విపత్తును నివారించాయన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రం తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో జాతీయ విపత్తును అడ్డుకున్నారు. దేశ చరిత్రలో సువర్ణదినంగా ఇవాళ గుర్తుండిపోతుంది. నల్ల బిల్లులను ఓడించేందుకు ఏకమైన మిత్రపక్షాల నేతలకు ధన్యవాదాలు అని రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు చేశారు. లోక్‌సభలో చోటుచేసుకున్న తాజా పరిణామాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. విపక్ష నేతలందరూ ఏకమై ఒక 'జాతీయ విపత్తును' నివారించారని సీఎం ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తన

మిగతా 2లో



## విపక్షాల తీరుపై మహిళా ఎంపీల ఆందోళన

### పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన

**న్యూఢిల్లీ, ఏప్రిల్17:**
మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం అత్యంత దారుణమని బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఇదొక చీకటి రోజని, బిల్లును వ్యతిరేకించిన వారికి చీకటి రోజులు దగ్గర పడ్డట్టేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో మహిళా ఎంపిలు ఆందోళనకు దిగారు. విపక్ష పార్టీల తీరుపై మండిపడ్డారు. మహిళలకు రిజర్వేషన్లు రాకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన సంగతి తెలిసిందే. ఓటింగ్ ప్రక్రియలో 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 మంది ఓటు వేశారు. దీంతో మెజారిటీకి అవసరమైన 352 మంది సభ్యుల బలం లేకపోవడంతో బిల్లు వీగిపోయినట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.దీంతో డీలిమిటేషన్ బిల్లు`2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు`2026ను వెనక్కి తీసుకున్నట్టు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో

మిగతా 2లో



## 30లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

### కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వినతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్17:**
2025`26 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్డ్ ధ్యానం సేకరించాలని కేంద్రమంత్రికి సిఎం రేవంత్, మంతంరి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. అలాగే యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని


మిగతా 2లో

## మహిళా సాధికారత కోసమే మా ప్రయత్నం



- ఉత్తర దక్షిణ పేరుతో బిభజన సరికాదు
- ఈ దేశంలో అన్ని ప్రాంతాల వారికి సమాన హక్కులు
- మహిళా బిల్లును వ్యతిరేకిస్తామని చెప్పడం సరికాదు
- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కుదరవు
- డీలిమిటేషన్‌తో ఎస్సీ, ఎస్టీ సీట్లు పెరుగతాయి
- వారి సీట్ల పెంపును అడ్డుకోవడం సరికాదు
- లోక్‌సభలో చర్చకు సమాధానం ఇచ్చిన అమిత్ షా

3



## రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా మరోమారు హరివంశ్

3



## 2023లో ఆమోదించిన బిల్లును అమలు చేయండి

- లేదా కొత్తగా మహిళా బిల్లును తీసుకుని రండి
- ప్రస్తుత బిల్లు మహిళా సాధికరత కోసం పెట్టింది కాదు
- ఆ ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం
- బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల క్రూర చర్య
- చర్చలో మోదీ ఓ మెజీషియన్ అంటూ రాహుల్ తీవ్రంగా విమర్శలు
- రాహుల్ తీరుపై మండిపడ్డ స్పీకర్ బిర్లా.. కేంద్ర మంత్రులు


**న్యూఢిల్లీ, ఏప్రిల్17:**
ఇప్పటికే 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని, దానినే అమలు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన బిల్లు మహిళల సాధికారత కోసం పెట్టింది కాదని విమర్శించారు. ఈ బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అంతగా కావాలంటే

మిగతా 2లో

## తెరచుకున్న హార్మూజ్ జలసంధి

- ప్రపంచ దేశాలకు శుభవార్త
- ఇరాన్ ప్రకటనతో భారీగా తగ్గిన ఆయిల్ ధరలు

3



## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

లోయలో పడిన వ్యాన్.. 10 మంది దుర్మరణం


3

## కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశం లేదు



- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ జైన్‌తో చర్చించాం
- వానాకాలం లోగానే సాయిల్ టెస్టింగ్ పూర్తి
- 20న సీఎం రేవంత్ మేడిగడ్డను పరిశీలిస్తారు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

3



2

## రాహుల్ గాంధీకి ద్వంద్వ పౌరసత్వం

- బ్రిటన్ పౌరసత్వం ఉన్నట్లు ఆరోపణలు
- విచారణకు ఆదేశించిన అలహాబాద్ హైకోర్టు

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
శనివారం 18 ఏప్రిల్ 2026
quicktodaynews.com


తరువాయి పేజీ..



## 30లక్షలకు పైగా ధాన్యం
# సేకరణ చేపట్టండి



కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వివరించారు. ఈ ధాన్యం మొత్తం కొనుగోలు చేసి తెలంగాణ రైతాంగానికి అండగా నిలవాలని కోరారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర అంశాలపై చర్చించారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..'దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో వరిధాన్యం ఉత్పత్తి జరుగుతోంది. ఈ రబీ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయబోతున్నాం. వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసిన 48 గంటల్లోనే మద్దతు ధర డబ్బులు వారి ఖాతాల్లో వేస్తున్నాం. ఈ రబీ సీజన్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశాం. కేంద్రం నుంచి తెలంగాణకు రూ.1,400 కోట్లు రావాల్సి ఉంది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆ నిధులను విడుదల చేయాలని కోరాం. కేంద్రం పోషకాహార పంపిణీ పథకాన్ని రద్దు చేసింది. ఇది సరైన విధానం కాదు' అని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీబిజీగా సాగుతోంది. డీలిమిటేషన్‌పై హైబ్రిడ్ మోడల్‌కు మద్దతు కూడగట్టేందుకు ఆయన ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు దక్షిణాది రాష్ట్రాల వాదనను జాతీయస్థాయిలో వినిపించేందుకు కృషి చేస్తున్నారు. ప్రోరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది ముఖ్యమంత్రులను రేవంత్ సమన్వయం చేస్తున్నారు. అదే సమయంలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలుస్తున్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, పథకాలపై చర్చిస్తున్నారు.

## 2023లో ఆమోదించిన బిల్లును
# అమలు చేయండి

పాత మహిళా రిజర్వేషన్ల బిల్లును రద్దు చేసి.. ఇప్పుడు కొత్తగా మళ్లీ తీసుకురావాలని కేంద్రానికి సూచించారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళా బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. అంతగా కావాలంటే పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి. మేం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా మద్దతిస్తాం. బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల ఈ బిల్లు క్షమించరాని, క్రూరమైన చర్య. ఓబీసీ సోదరుల నుంచి అధికారం లాక్కునే ప్రయత్నం జరుగుతోందన్నారు. కులగణన ప్రారంభమైందని హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఇప్పుడు కులగణనతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ ఎందుకు జరుగుతోందని, విపక్షాలన్నీ దీన్ని ఓడిస్తాయని రాహుల్ గాంధీ అన్నారు. న్యాయవ్యవస్థ, ప్రైవేటు రంగం వంటి కీలక రంగాల్లో ఓబీసీలు, దళితులు ఎక్కడున్నారు? దేశ అత్యున్నత బ్యూరోక్రసీలో వీరు ఎక్కడున్నారు? ఓబీసీలకు అధికారం, భాగస్వామ్యం ఇచ్చేందుకు భాజపా సిద్ధంగా లేదు. తన ప్రాబల్యం తగ్గిపోతోందన్న భయం ఆ పార్టీకి పట్టుకుంది. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలను భాజపా గౌరవించడం లేదని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా మోదీని పరోక్షంగా ఇంద్రజాలికుడంటూ రాహుల్ వ్యాఖ్యానిం చడం సభలో గందరగోళానికి కారణమైంది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేయగా.. భాజపా సభ్యులు కూడా రాహుల్ తీరుపై మండిపడ్డారు. ప్రధాన మంత్రిని అవమానిస్తున్నారని, ఇందుకు రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దేశంలో కులగణన డిమాండ్‌ను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'ఈ బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి కూడా తెలుసు. వాళ్లంత తెలివతక్కువ వాళ్లు కాదు. ఈ బిల్లును విపక్షంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తారని వాళ్లకు తెలుసు. అయినా ప్రధాని రెండు సందేశాలు పంపాలనుకున్నారు. ఇందులో మొదటిది.. దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను ఆయన మార్చాలను కున్నారు. రెండవది.. తాను మహిళా పక్షపాతినని మరోసారి చాటిచెప్పాలని అనుకున్నారు. బాలాకోట్ మెజిషియన్, డీమోనిటైజేషన్ మెజియన్, సిందూర్ మెజిషియన్ అక్షస్మాత్తుగా పట్టుబడ్డారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు.ప్రధాన మంత్రిని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానిపై అభ్యంతరకరమైన భాష వాడటాన్ని తప్పుపట్టారు. బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్ ప్రస్తావనతో దేశాన్ని, మిలటరీని అవమానపరుస్తున్నారని అన్నారు. దేశ ప్రధానమంత్రి గురించి విపక్ష నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని, ఆ వ్యాఖ్యాలను రికార్డులను నుంచి తొలగించాలని స్పీకర్ ఓం బిర్లాను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. అందుకు స్పీకర్ అంగీకరించారు.

# మహిళకు ఓటమి

మిగతా రెండు బిల్లులను వెనక్కి తీసుకుంటు న్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ప్రధాని మోడీ మనస్సాక్షిగా ఓటేయాలని పిలుపునిచ్చినా విపక్ష కూటమి తన బలిమిని చాటింది. ఒక్కరు కూడా అనుకూలంగా కలసి రాలేదు. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 540. అంటే బిల్లు ఆమోదం పొందాలంటే కనీసం 360 మంది మద్దతు కావాలి. అధికార ఎన్డీఏ కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. అందువల్ల మరో 68 మంది మద్దతు అవసరం. మరోవైపు విపక్షాల బలం 233. వీరు కాకుండా స్వతంత్రులు, తటస్థ పార్టీలకు చెందిన వారు కలిసి 15 మంది ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఎక్కువ మంది గైర్హాజరైతే బిల్లు గట్టెక్కే అవకాశం ఉందని అధికార ఎన్డీఏ భావించింది. సాయంత్రం 6 గంటలకు లోక్‌సభలో హోం మంత్రి అమిత్‌షా ప్రసంగించాక, ఈ బిల్లులపై ఓటింగ్ జరిగింది. ఓటింగ్ సమయంలో ప్రధాని మోడీ కూడా సభలోనే ఉన్నారు. ఓటింగ్ అనంతరం కిరణ్ రిజిజు ప్రకటన చేశారు. దీంతో సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్ల ప్రకటించారు.

# విపక్షాల తీరుపై మహిళా ఎంపీల ఆందోళన

వీగిపోవటంపై డీకే అరుణ మాట్లాడుతూ.. ' రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని ప్రధాని మోదీ సభా వేదికగా వివరించారు. మహిళా రిజర్వేషన్ల పట్ల ఇండియా కూటమికి చెందిన వారికి చిత్తశుద్ధి లేదు. గ్రామాల్లో కాంగ్రెస్ దాని మిత్రపక్షాల వైఖరిని ప్రజలకు వివరిస్తాం. రాజకీయ లబ్ధి కోసమే మహిళలను వాడుకుంటున్నారు' అంటూ మండిపడ్డారు.

## పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన

మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం అత్యంత దారుణమని బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఇదొక చీకటి రోజని, బిల్లును వ్యతిరేకించిన వారికి చీకటి రోజులు దగ్గర పడ్డట్టేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో మహిళా ఎంపిలు ఆందోళనకు దిగారు. విపక్ష పార్టీల తీరుపై మండిపడ్డారు. మహిళలకు రిజర్వేషన్లు రాకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన సంగతి తెలిసిందే. ఓటింగ్ ప్రక్రియలో 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 మంది ఓటు వేశారు. దీంతో మెజారిటీకి అవసరమైన 352 మంది సభ్యుల బలం లేకపోవడంతో బిల్లు వీగిపోయినట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.దీంతో డీలిమిటేషన్ బిల్లు`2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు`2026ను వెనక్కి తీసుకున్నట్టు కేంద్ర




మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవటంపై డీకే అరుణ మాట్లాడుతూ.. ' రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని ప్రధాని మోదీ సభా వేదికగా వివరించారు. మహిళా రిజర్వేషన్ల పట్ల ఇండియా కూటమికి చెందిన వారికి చిత్తశుద్ధి లేదు. గ్రామాల్లో కాంగ్రెస్ దాని మిత్రపక్షాల వైఖరిని ప్రజలకు వివరిస్తాం. రాజకీయ లబ్ధి కోసమే మహిళలను వాడుకుంటున్నారు' అంటూ మండిపడ్డారు.

## రాహుల్ గాంధీ
# ద్వంద్వ పౌరసత్వం

**బ్రిటన్ పౌరసత్వం ఉన్నట్లు ఆరోపణలు**

**విచారణకు ఆదేశించిన అలహాబాద్ హైకోర్టు**



**న్యూఢిల్లీ, ఏప్రిల్17:**
ద్వంద్వ పౌరసత్వం ఆరోపణలకు సంబంధించి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై విచారణ జరపాలని అక్కడి లఖ్‌నవూ బెంచ్ ఉత్తర్వులిచ్చింది. ఈ కేసు దర్యాప్తును ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలని లేదంటే.. ఒక కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని పేర్కొంది. రాహుల్ గాంధీ పౌరసత్వం అంశంపై కొన్నేళ్లుగా వివాదం నలుగుతూనే ఉంది. రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడని, భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలంటూ భాజపా నేత సుబ్రహ్మణ్య స్వామి, కర్ణాటకకు చెందిన భాజపా కార్యకర్త విఘ్నేశ్ శిశిర్ డిమాండ్ చేస్తున్నారు. బ్రిటన్‌లో నమోదైన ఓ కంపెనీకి రాహుల్ గాంధీ డైరెక్టర్, సెక్రటరీగా ఉన్నారని సుబ్రహ్మణ్య స్వామి కొంతకాలంగా చెబుతున్నారు. ఆ కంపెనీ వార్షిక నివేదికలో తనను తాను బ్రిటిష్ పౌరుడిగా రాహుల్ గాంధీ పేర్కొన్నట్లు స్వామి తెలిపారు. వేరే దేశంలో పౌరుడిగా ఉన్న వ్యక్తి ఆ దేశ పౌరసత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాల్సి ఉంటుందన్నారు. అలా చేయకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 9, భారతీయ పౌరసత్వ చట్టం, 1955ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఇదే అంశంపై గతంలో కేంద్రానికి కూడా లేఖ రాశారు. మరోవైపు, రాహుల్ గాంధీ పౌరసత్వానికి సంబంధించిన రికార్డులు ఉన్నాయని విఘ్నేశ్ చెబుతున్నారు. ఈ క్రమంలోనే న్యాయస్థానాలను ఆశ్రయించారు. పౌరసత్వానికి సంబంధించిన అంశాలపై నిర్ణయం తీసుకునే అధికారం తనకు లేదంటూ లఖ్‌నవూలోని ప్రత్యేక ఎంపీ/ఎమ్మెల్యే కోర్టు గతంలో శిశిర్ పిటిషన్‌ను తోసిపుచ్చింది. దాంతో అతడు అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలోనే తాజా ఆదేశాలు వెలువడ్డాయి.

## జాతీయ విపత్తును
# నివారించిన రోజు

సందేశంలో ప్రధానంగా మూడు అంశాలను ప్రస్తావించారు. భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఇది చిరస్థాయిగా నిలిచిపోయే ఒక మరపురాని రోజని సీఎం అభివర్ణించారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి రావడంపై రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య శక్తుల ఐక్యతే ఈ విజయాన్ని సాధించిందని తెలిపారు. ఈ బిల్లులను 'నల్ల బిల్లులు'గా పేర్కొంటూ.. వీటిని ఓడించేందుకు కఠిన పరిస్థితుల్లోనూ సాహసంతో నిలబడినందుకు విపక్ష కూటమిలోని మిత్రపక్షాల నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోరాటంలో అండగా నిలిచిన దేశంలోని ప్రముఖ రాజకీయ నాయకులందరినీ సీఎం రేవంత్ రెడ్డి పేరుపేరునా ప్రస్తావించారు. వీరిలో ఎం.కే. స్టాలిన్ తమిళనాడు, మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్, అఖిలేశ్ యాదవ్, ఉత్తర్ ప్రదేశ్ శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే (మహారాష్ట్ర), లాలు ప్రసాద్ యాదవ్ బిహార్ ,హేమంత్ సోరెన్ జార్ఖండ్, అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ వీరితో పాటు ఫరూఖ్ అబ్దుల్లా, నవీన్ పట్నాయక్, కమ్యూనిస్ట్ పార్టీల నాయకులకు కూడా ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రకటన జాతీయ రాజకీయాల్లో తెలంగాణ పోషిస్తున్న క్రియాశీలక పాత్రను స్పష్టం చేస్తోంది. ఈ బిల్లు వీగిపోవడం కేంద్ర ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బగా విపక్షాలు భావిస్తున్నాయి. దక్షిణాది నుంచి రేవంత్ రెడ్డి జాతీయ స్థాయి మిత్రపక్షల నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతిపక్షాలన్నీ ఏకమవ్వడం శుభ పరిణామమని సీఎం అభిప్రాయపడ్డారు. ఇదిలావుంటే భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా.. ఢిల్లీలోని అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. భారతదేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా సేవలందించారన్నారు. భారతదేశం గర్వించదగ్గ గొప్ప తత్వవేత్త, విద్యావేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి పాల్గొన్నారు.



## విమానాశ్రయ పరిధిలో
# నాయిస్ జోన్ ఎత్తివేత

**నిబంధనలు సడలించిన తెలంగాణ ప్రభుత్వం**

**రియల్ వ్యాపారులకు వరం కానున్న జీవో 168**

**హైదరాబాద్, ఏప్రిల్17 (క్విక్ టుడే న్యూస్):**
హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి విమానాశ్రయాల పరిసరాల్లో భవన నిర్మాణాలపై ఉన్న ఆంక్షలను సవరిస్తూ తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. తెలంగాణ బిల్డింగ్ రూల్స్ 2012లో మార్పులు చేస్తూ జీవోఎంఎస్ నంబర్ 168 ద్వారా సవరణలను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ విమానాశ్రయాల పరిసర ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు సంబంధించి కీలక ఉత్తర్వులను జారీ చేసింది. ఎయిర్‌పోర్ట్ నాయిస్ జోన్ నిబంధనలలో మార్పులు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి, సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది. విమానాల రాకపోకల వల్ల కలిగే శబ్ద కాలుష్యం దృష్ట్యా, గతంలో నిర్మాణాలపై కఠినమైన నియంత్రణలు ఉండేవి. అయితే, మారుతున్న పట్టణాభివృద్ధి అవసరాలు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. నాయిస్ జోన్ ప్రభావిత ప్రాంతాల్లో నిర్మాణ అనుమతులపై ప్రభుత్వం ఇప్పుడు మరింత స్పష్టతనిచ్చింది. నాయిస్ జోన్ కిందకు వచ్చే ప్రాంతాల్లో భవనాల ఎత్తు, రకానికి సంబంధించి గతంలో ఉన్న కొన్ని అడ్డంకులను తొలగించారు. విమానాల శబ్దం వల్ల నివాసితులకు ఇబ్బంది కలగకుండా, భవన నిర్మాణంలో ధ్వని నిరోధక ప్రమాణాలను పాటించడాన్ని తప్పనిసరి చేసే అవకాశం ఉంది. ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, రియల్ ఎస్టేట్ వృద్ధికి ఆటంకం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏయే ప్రాంతాల్లో ఎలాంటి భవనాలు నిర్మించవచ్చో స్పష్టమైన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. ఈ ఉత్తర్వుల వల్ల ఎయిర్‌పోర్ట్ సమీపంలోని ప్రాంతాల్లో భూముల విలువ పెరగడంతో పాటు, నిర్మాణ రంగంలో పారదర్శకత పెరుగుతుంది. నిబంధనల్లో స్పష్టత రావడం వల్ల మున్సిపల్ అధికారుల వద్ద ప్లాన్ అప్రూవల్స్ త్వరగా పొందే అవకాశం ఉంది. గతంలో నాయిస్ జోన్ పరిధిలో ఏ నిర్మాణం చేపట్టాలన్నా అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యేవి. తాజా సవరణలతో ఆ సమస్యలు తొలగిపోనున్నాయి. శంషాబాద్, పరిసర ప్రాంతాల్లో కొత్త వెంచర్లు, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి ఈ జీవో మార్గం సుగమం చేస్తుంది. విమానాశ్రయ పరిసరాల నియంత్రణ, పౌర భద్రతను సమన్వయం చేస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పట్టణీకరణ వేగంగా జరుగుతున్న తరుణంలో, ఇలాంటి సవరణలు నగరం అన్ని వైపులా విస్తరించడానికి దోహదపడతాయి. భవన యజమానులు, డెవలపర్లు ఈ కొత్త జీవో ప్రకారం తమ నిర్మాణ ప్రణాళికలను రూపొందించుకోవాలని అధికారులు సూచించారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణ

**బ్యారేజీల పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు**

**హైదరాబాద్, ఏప్రిల్17 (క్విక్ టుడే న్యూస్):**
కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అనీ. పరిచిత్ మెహ్రా ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఇంజినీర్లు, నిపుణులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. మూడు బ్యారేజీల మరమ్మతులకు సమన్వయ కమిటీ ఏర్పాటు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ పనులు వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రుతుపవనాలకు ముందే జియో టెక్నికల్ పరిశీలనలు పూర్తి చేయాలని తెలంగాణ సర్కార్ సూచించింది. మే 30వ తేదీలోగా పరిశీలనలు పూర్తిచేయాలని డెడ్‌లైన్ విధించింది. రోజువారీ పురోగతి నివేదికలు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటలకు రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. సీడబ్ల్యూసీ ఎన్డీఎసఏ అనుమతులతో పనులు, డిజైనింగ్ పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. రోజువారీ యాక్షన్ ప్లాన్‌తో పనులు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది.

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

శనివారం 18 ఏప్రిల్ 2026 quicktodaynews.com





## రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా మరోమారు హరివంశ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్17:**
రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ ఎన్నికయ్యారు. ప్రతిపక్ష అభ్యర్థులు ఎవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఆయన ఉపసభాపతి బాధ్యతలు చేపట్టడం ఇది మూడోసారి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ డిప్యూటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన అనుభవం రాజ్యసభకు ఎంతో అవసరమని అన్నారు. ఆయన అందరినీ కలుపుకుని వెళ్లాలని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. హరివంశ్ నేత□త్వంలో సభ మరింత శక్తిమంతం అవుతుందని అన్నారు. రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా నూతన ఉపసభాపతికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రతిపక్షానికి కూడా తగిన ప్రాధాన్యం ఇస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఆయన అందరి వాడని అన్నారు. ఇటీవల ఆయన రాజ్యసభ పదవీకాలం ముగిసింది. దీంతో ఆయనను రాస్ట్ర పతి కోటాలో నామినేట్ చేశారు.

## తేజస్వీ సూర్య మాటల్లో తప్పేముంది

### మంత్రి పొన్నం వ్యాఖ్యలపై బండి మండిపాటు

**న్యూఢిల్లీ,ఏప్రిల17(ఆరఎనఎ):**
తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలను కాంగ్రెస్ నేతలు ఎందుకు తప్పుబడుతున్నారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రాష్ట విభజన సమయంలో కాంగ్రెస్ తప్పిదాలతో పలువురు యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని ఎంపీ తేజస్వి సూర్య చెప్పారని తెలిపారు. 2009లో కాంగ్రెస్ తెలంగాణ ఏర్పాటుకు సహకరించి మళ్లీ వెన్నక్కి తగ్గారని.. దీని గురించే తేజస్వి సూర్య మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి గతంలో సోనియాగాంధీని బలిదేవత అన్నారన్న విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అంటూ విమర్శించారు. అలాంటి రేవంత్ కుఏబినేట్‌లో ఉన్న పొన్నం తదితరులు గతాన్ని మరిచి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్‌లో రణభేరి కార్యక్రమానికి రేవంత్ రెడ్డి తుపాకీ పట్టుకొని వెళ్లారని కేంద్ర మంత్రి తెలిపారు. 1400 మంది బలిదానాలకు హత్యలకు కారణమైన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. ఒక్క ఓటు, రెండు రాష్టాలు అనే నినాదానికి కట్టుబడి, రాష్ట్ర విభజనకు మద్దతు ఇచ్చింది బీజేపీ అని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ కావాలని అడ్డుకుంటోందని మండిపడ్డారు. బీఆరఎస్ అవినీతి గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.

## పేరు, ఫోటో వాడకుండా చూడండి

### ఢిల్లీ కోర్టులో అల్లు అర్జున్ కేసు

**న్యూఢిల్లీ, ఏప్రిల్17:**
ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అనుమతి లేకుండా ఆయన పేరు, ఫోటో, వాయిస్‌లను ఎవరూ వాడకూడదని కోరుతూ.. ఒక పిటీషన్ దాఖలు చేశారు. తన పేరు, ఫోటోలను ఉపయోగించుకుని పలు ఉత్పత్తులను విక్రయిస్తూ డబ్బు సంపాదించుకుంటూ తన ప్రతిష్ఠను దెబ్బతీసేలా చేస్తున్న వారికి ఈ కేసు వర్తిస్తుందని, తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోరుతూ ఢిల్లీ హైకోర్టులో అల్లు అర్జున్ దావా వేశారు. శుక్రవారం జస్టిస్ తుషార్ రావు కమిటీ నేత□త్వంలో ఈ కేసు విచారణకు రానుంది. ఇదే అంశంలో ఇప్పటికే చిరంజీవి , మోహన్ లాల్ , నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్, పవన్ కల్యాణ్, ఐశ్వర్య రాయ్, తదితరులు తమ వ్యక్తిత్వ హక్కులను కాపాడాలంటూ కోర్టును కోరిన సంగతి విదితమే. ఈ కేసులలో సినీ ప్రముఖుల ప్రైవసీ హక్కులను రక్షించకపోతే వారికి సరిదిద్దలేని నష్టం జరుగుతుందని న్యాయస్థానం స్పష్టం చేస్తూ తీర్పు ఇచ్చింది.

## మద్యం కేసులో వాసుదేవరెడ్డికి బెయిల్

**విజయవాడ,ఏప్రిల17(ఆరఎనఎ):**
ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ2 నిందితుడు వాసుదేవ రెడ్డికి ఏసీబీ కోర్టు శుక్రవారం)బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. 2, 4 సోమవారాల్లో విచారణ అధికారుల ఎదుట హాజరవ్వాలని, పాస్‌పోర్ట్ సరెండర్ చేయాలని, లక్ష చొప్పున ఇద్దరు పూచీకత్తులు ఇవ్వాలని ఆదేశించింది. ఇదే కేసులో మరో నిందితుడు ప్రణయ్ ప్రకాశ్ బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు డిస్మిస్ చేసింది. ఇదే కేసులో మరో ముగ్గురు నిందితులు ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్ప, క□ష్ణ మోహన్ రెడ్డిల రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ పూర్తి చేసింది. ఈ తీర్పును ఏప్రిల్ 24వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది.

## తొమ్మిదేళ్ల బాలికను కాపాడిన ముగ్గురు

### వారిని పిలిచి సన్మానించిన కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్, ఏప్రిల్17 (క్విక్ టుడే న్యూస్):**
తొమ్మిదేళ్ల బాలికను కాపాడిన ముగ్గురు సామాన్య పౌరులను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రశంసించారు. చిన్నారిపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న కామాంధుడిని ప్రాణాలకు తెగించి పట్టుకున్న సెజల్, గణపతి, కాశీనాథ్‌లను సీపీ సజ్జనార్ ప్రత్యేకంగా అభినందించారు. బషీర్‌బాగ్‌లోని పాత కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీపీ సజ్జనార్ ఈ ముగ్గురును శాలువాలతో సన్మానించి, ప్రశంసా పత్రాలతో పాటు నగదు రివార్డును అందజేశారు. 'వీరి సాహసం సమాజానికి ఒక గొప్ప సందేశమని ప్రశంసించారు. మహిళలు, చిన్నారుల రక్షణలో పౌరులు ఇలాగే అప్రమత్తంగా ఉంటే నేరాలను అరికట్టవచ్చని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరూ 'ప్రజా పోలీస'గా మారాలని సీపీ సజ్జనార్ సూచించారు. ఈ సందర్భంగా గతంలో గోల్కొండలో ఎనిమిదేళ్ల బాలికను కాపాడిన మహ్మద్ ఫిరోజ్ ఉదంతాన్ని కూడా సీపీ సజ్జనార్ గుర్తు చేశారు. ప్రజల చైతన్యమే నేర నియంత్రణలో పోలీసులకు కొండంత అండ అని అభిప్రాయపడ్డారు. సమాజంలో ఏవైనా అనుమానాస్పద ఘటనలు లేదా నేరాలు జరుగుతున్నప్పుడు భయపడకుండా ఈ మార్గాల ద్వారా పోలీసులను సంప్రదించాలని సీపీ సజ్జనార్ సూచించారు. అత్యవసర సహాయం కోసం డయల్ 100 లేదా హైదరాబాద్ పోలీస్ వాట్సాప్ నంబర్ 94906 16555లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, జూబ్లీహిల్స్ ఎసఐ సోమ శేఖర్ తదితరులు పాల్గొని సాహస యువతను అభినందించారు. ఈ నెల 14వ తేదీన సెజల్ తన స్నేహితుడు గణపతితో కలిసి యూసుఫ్‌గూడ నుంచి మాదాపూర్ వైపు బైక్‌పై వెళ్తుండగా, జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ ` 10 సవిOపంలో ఓ హ□దయ విదారక ద□శ్యాన్ని గమనించారు. ఓ వ్యక్తి చిన్నారితో అత్యంత అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు. ఆ బాలిక కళ్లలో కనిపించిన భయం సెజల్, గణపతిలను కదిలించింది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వారు నిందితుడిని అడ్డుకున్నారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న కాశీనాథ్, నారాయణలు కూడా తోడవడంతో నిందితుడు

# మహిళా సాధికారత కోసమే మా ప్రయత్నం

**ఉత్తర దక్షిణ పేరుతో బిభజన సరికాదు**

**ఈ దేశంలో అన్ని ప్రాంతాల వారికి సమాన హక్కులు**

**మహిళా బిల్లును వ్యతిరేకిస్తామని చెప్పడం సరికాదు**

**మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కుదరవు**

**డీలిమిటేషన్‌తో ఎస్సీ, ఎస్టీ సీట్లు పెరుగతాయి**

**వారి సీట్ల పెంపును అడ్డుకోవడం సరికాదు**

**లోక్‌సభలో చర్చకు సమాధానం ఇచ్చిన అమిత్ షా**




**న్యూఢిల్లీ, ఏప్రిల్17:**
లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై రెండ్రోజులగా సుదీర్ఘ చర్చ జరిగింది. శుక్రవారం విపక్ష నేత రాహుల్ గాంధీ, తదితరులు మాట్లాడారు. సవరణ బిల్లును ఓడిస్తామని ప్రకటించారు. అనంతరం సభలో సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారత కోసమే ఈ బిల్లులను తీసుకొచ్చామని, వచ్చే ఎన్నికల్లో వీటిని అమలు చేసేలా ముందుకెళ్తున్నామన్నారు. అయితే, ఇండి కూటమి సభ్యులు దీన్ని వ్యతిరేకించారని అన్నారు. మూడు బిల్లులపై సమగ్రంగా చర్చ జరిగింది. 130 మంది ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పారు. 56 మంది మహిళా ఎంపీలు మాట్లాడారు. మహిళా బిల్లును విపక్షాలు వ్యతిరేకించాయి. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో భారీ వ్యత్యాసం ఉంది. ఒకచోట 39లక్షల మంది ఓటర్లు ఉంటే మరోచోట 60 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా ఆలకించగలరని ఈ సందర్భంగా ప్రస్తావించారు. నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో సమతుల్యతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎంపీ తన నిధులు సమర్థంగా వినియోగించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణకు ఉపక్రమించామని అమిత్ షా పేర్కొన్నారు. మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల మందికిపైగా ఓటర్లు ఉండగా.. ఢిల్లీ, బెంగళూరు, గాజియాబాద్‌లో 20లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. డీలిమిటేషన్ తర్వాత ఆయా చోట్ల రెండు సీట్లు వస్తాయి. దీనివల్ల సభ్యులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వం లోక్‌సభ సీట్లను 545కు పెంచింది. ఇన్నాళ్లపాటు సీట్లు సంఖ్య పెంచకుండా అడ్డుకున్న ఘనత వారిదే అని కాంగ్రెస్‌పై అమిత్ షా విరుచుకుపడ్డారు. కాలానికి అనుగుణంగా సీట్ల సంఖ్యలోనూ మార్పు రావాలని అన్నారు. ఉత్తరాది.. దక్షిణాది.. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. దేశమంతా ఒక్కటే. ఉత్తర, దక్షిణ బేధాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు. దక్షిణమే కాదు.. కేంద్రపాలిత ప్రాంతాలకు సైతం దేశంపై అంతే అధికారం ఉంటుంది. ప్రాంతాలకు అతీతంగా ఈ సభలోని సభ్యులందరికీ సమాన అధికారం ఉంటుందని అమిత్ షా పేర్కొన్నారు. మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వేరు చేస్తారా? ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం 50శాతం పెంచుతారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. దీనికి అమిత్ షా బదులిస్తూ.. 50శాతం పెంచుతూ సవరణ తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గంట సమయం ఇస్తే బిల్లులో సవరణలు చేసుకొని వస్తామని.. బిల్లుకు మద్దతిస్తారేమో చెప్పాలని అమిత్ షా స్పష్టం చేశారు. కూటమి లక్ష్యంగా ఘాటైన విమర్శలు చేశారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక నిర్ణయాన్ని 'ఇండి' కూటమి సభ్యులు వ్యతిరేకించడం విచారకరమని అమిత్ షా అన్నారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతు ఇవ్వకుండా అడ్డుకోవడం ఎందుకని అమిత్ షా కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల్ని ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన మూడు బిల్లులకు మహిళా రిజర్వేషన్ల బిల్లుతో విడదీయలేని సంబంధం ఉందని ఆయన వివరించారు. ఈ ప్రక్రియ అంతా ఒక పద్ధతి ప్రకారం సాగుతోందని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకించడం అంటే.. ఎస్సీ, ఎస్టీ సీట్ల పెంపును వ్యతిరేకించడమేనని అమిత్ షా అన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వ్‌డ్ సీట్ల సంఖ్య పెరగాలంటే పునర్విభజన అనివార్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం వివిధ లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయని, ప్రజాస్వామ్యబద్ధంగా అందరికీ సమాన ప్రాతినిధ్యం దక్కాలంటే పునర్విభజన అవసరమని అమిత్ షా నొక్కి చెప్పారు. వచ్చే సాధారణ ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు క్షేత్రస్థాయిలో అమలు చేసేలా మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తోందని అమిత్ షా ప్రకటించారు. సభలో ప్రస్తుతం 56 మంది మహిళా ఎంపీలు ఉండటం శుభపరిణామమని ఆయన


# హర్మ్యూజ్ జలసంధిని తెరచిన ఇరాన్

**ప్రపంచ దేశాలకు శుభవార్త**

**ఇరాన్ ప్రకటనతో భారీగా తగ్గిన ఆయిల్ ధరలు**



**టెహ్రాన్, ఏప్రిల్17:**
ప్రపంచానికి ఇరాన్ శుభవార్త అందించింది. హర్మ్యూజ్ జలసంధిని తెరిచి ఉంచినట్లు ప్రకటించింది. ఇజ్రాయిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రకటనతో ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు అమాంతంగా పడిపోయాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్మజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసేవరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది. కాగా.. హోర్ముజ్ జలసంధి ద్వారా రోజుకు సుమారు 20 శాతం ప్రపంచ క్రూడాయిల్ సరఫరా అవుతుందన్న విషయం తెలిసిందే. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నంత వరకు హర్మ్యూజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్`లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అమెరికా`ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్`ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హర్మ్యూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడ డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. దీంతో పూర్తిస్థాయిలో నౌకల రాకపోకలు కొనసాగనున్నాయని తెలిపారు. ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల కాలంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్లు పైనే ట్రేడవుతూ వచ్చింది. క్రూడాయిల్ తగ్గుముఖం పట్టడం వల్ల దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు మేలు చేకూరుతుంది.



## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

### లోయలో పడిన వ్యాన్.. 10 మంది దుర్మరణం

**చెన్నై, ఏప్రిల్17 (క్విక్ టుడే న్యూస్):**
తమిళనాడులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వ్యాన్ లోయలో పడ్డ ఘటనలో 10 మంది చనిపోగా.. మరి కొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. కోయంబత్తూరు జిల్లాలోని వాల్పరై ఘాట్ రోడ్డులో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం కొండ ప్రాంతంలో ప్రయాణిస్తున్న ఓ వ్యాన్ అదుపుతప్పింది. వేగంగా వెళ్లి లోయలో పడిపోయింది. పైనుంచి కిందపడ్డంతో వ్యాన్ నుజ్జునుజ్జయింది. వ్యానులో ఉన్న పది మంది అక్కడికక్కడే చనిపోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లారు. పోలీసులు 10 మ□తదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటకలోని యాదగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైవేపై వేగంగా దూసుకు వెళుతున్న కారు టైర్ పేలింది. ఒక్కసారిగా అదుపుతప్పిన కారు.. వేగంగా వెళ్లి బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు వేగంగా కారుకు వ్యాపించాయి. కారు, బస్సు మంటల్లో దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరు మంది కాలి బూడిదయ్యారు. బస్సులో ఉన్న ఇద్దరు ప్రయాణికులకు స్వల్పగాయాలు అయ్యాయి.


## కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు

**నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ జైన్‌తో చర్చించాం**

**వానాకాలం లోగానే సాయిల్ టెస్టింగ్ పూర్తి**

**20న సీఎం రేవంత్ మేడిగడ్డను పరిశీలిస్తారు**

**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**న్యూఢిల్లీ, ఏప్రిల్17:**
కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు.శుక్రవారం ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ విOడియాతో మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు. గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆరఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ టెస్ట్, డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థలే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

RNI NO : TELTEL/2023/86487
# క్విక్ టుడే
EDITORIAL
ఎడిటోరియల్
QUICK TODAY
quicktodaynews.com
శనివారం 18 ఏప్రిల్ 2026


## సంపాదకీయం

### మహిళలకు రిజర్వేషన్ హక్కుగా దక్కాల్సిందే!

మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై పార్లమెంటు సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. ఈ సమావేశాలకు చాలా ప్రత్యేకత ఉంది. ఎందుకంటే ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న, చట్టసభల్లో అమలుకు నోచుకుని మహిళలకు 33శాతం రిజర్వేషన్ చట్టం నారీ శక్తి వందన్ అధినియమ్ మోడీ ప్రభుత్వం అమలు చేసేందుకు పట్టుదలగా ఉంది. నిజానికి ఇది ఎన్నో ఏళ్ల కల. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది. ఈ క్రమంలో దేశంలో 50శాతం ఉన్న మహిళలకు రిజర్వేషన్ అన్నది హక్కుగా దక్కాల్సిందే. పురుషాధిక్యాన్ని ఎదురొడ్డి నిలబడాలంటే వారికి రిజర్వేషన్లు ఉండాల్సిందే. అయితే ఈ విషయంలో ఇప్పటికే ఉన్న సీట్లకు అనుగుణంగా అమలు చేయకుండా లోక్‌సభ సీట్లను 816కి పెంచడం అన్నది చాలా దారుణం. ఎందుకంటే ఉన్న లోక్‌సభ, అసెంబ్లీ సీట్లతోనే దేశం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. ప్రజాప్రతినిధులకు ఇచ్చే జీత భత్యాలు, పెన్షన్లు, క్వార్టర్లు, విమాన ఖర్చులు ఇలా చెప్పుకుంటూ పోతే తడిసి మోపెడువుతున్నాయి. ఈ ఖర్చులను తగ్గించి, జీతభత్యాల్లో కోత విధించి, పెన్షన్లు తగ్గించాల్సి ఉన్నా వాటిపై ఎవ్వరూ మాట్లాడడం లేదు. ఉద్యోగులకు లేని పెన్షన్లు వీరికెందుకన్నది చెప్పడం లేదు. ఒక్కొక్కరు రెండేసి పెన్షన్లు పొందుతు న్నప్పటికీ ఘనత వహించిన మోడీ ప్రభుత్వం గుర్తించడం లేదు. దీనిగురించి చట్టసభల్లో అడిగేవారు లేరు. ఇప్పుడు ఎంపిలు, ఎమ్మెల్యేల ఖర్చులు వేల కోట్లల్లో ఉంటోంది. దీనిని మరింతగా పెంచడం కన్నా తగ్గించాలి. ఒకవేళ సీట్లు పెంచాల్సి వస్తే ఓ 50 లేదా 60 వరకు పెంచి వుంటే బాగుండేది. కనీసం ఓ 600 వరకు పెంచి, అందులో 250 మహిళలకు కేటాయిస్తే మంచిది. ప్రజాప్రతినిధుల సంఖ్యను పెంచి జనం మీద బాదే బదులు తగ్గిస్తే మంచిది. సీట్లు పెంచడం లాభం కనుక పెంచుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. కానీ మహిళా భివృద్ధి కోసం పాటుపడే లక్ష్యంలో మాత్రం అభినందించాల్సిందే. మహిళల విద్యకు, ఆర్థికంగా ఎదిగేందుకు ఊతమివ్వాలి. విద్యారంగంలో మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి. ఉదారంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ చేస్తూనే కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో కూర్చోబెట్టడానికి అవకాశం కల్పించాలి. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్న పార్టీలు ఇవన్నీ చర్చించాలి. సీట్ల సంఖ్యను పరిమితం చేసి, జీతభత్యాలన ఎత్తేసి, పెన్షన్లను రద్దు చేసేలా చర్చ చేయాలి. కేవలం రాజకీయ లబ్ది కోసమే చేయడం అన్నది సరికాదు. బిజెపికి గత ఎన్నికల్లో కూడా మహిళా ఓటు బ్యాంకు చాలా కీలకంగా మారిందన్న గణాంకాలు ఉన్నాయి. 2014 నుంచి 2024 సార్వత్రిక ఎన్నికల్ని పరిశీలిస్తే.. మహిళల ఓట్ల వల్లే బిజెపి గెలిచిందనడంలో అతిశయోక్తి లేదు. 1998 ఎన్నికల్లో బిజెపికి మహిళా ఓటింగ్ 33 శాతం. అప్పుడు అటల్ బీహారీ వాజ్‌పేయి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్‌కి 30 శాతమే. ఆ తర్వాత మళ్లీ బిజెపికి మహిళా ఓటింగ్ తగ్గినా.. 2014 నుంచి క్రమేణా పెరుగుతోంది. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్‌కి 22 శాతం అయితే.. బిజెపికి 36 శాతం మహిళా ఓటింగ్ నమోదైందని ఎనఇఎస్ గణాంకాలే వెల్లడించాయి. అంటే మహిళలు అండగా ఉన్నందున ప్రతి విషయంలోనూ బిజెపి వారికి అనుకూల నిర్ణయాలు తీసుకోవాలి. ఇబ్బడిముబ్బడిగా ఎంపి, ఎమ్మెల్యే సీట్లు పెంచి, మహిళల కోసమే అని చెప్పడం సరికాదు. సీట్ల సంఖ్యను పెంచకుండానే వారికి 33శాతం అమలు చేయవచ్చు. విపక్షాలు కూడా ఇదే కోరుతున్నాయి. 2019లో 89.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వీరిలో 46.5 కోట్ల మంది పురుషులు, 43.1 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. 2024కి 96.8 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు 47.1 కోట్లకి చేరారు. అంటే 2019కి కంటే 2024కి నాలుగు కోట్లమంది మహిళా ఓటర్లు పెరిగారు. ఇక ఈ ఎన్నికల్లో కొత్త ఓటర్లు 2.63 పెరగగా వారిలో 1.41 కోట్ల మంది మహిళలు, 1.22 మంది పురుషుల ఓటర్లు పెరిగారు. 2019లో 12 రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో మహిళా ఓటర్లు పెరిగారు. అయితే 2024లో 36 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో 19 రాష్ట్రాల్లో మహిళా ఓటింగ్ పెరిగింది. అందువల్ల న్యాయంగా వారికి దక్కాల్సిన సీట్లను ఇవ్వాల్సిందే. అయితే అందుకోసం ఉన్న పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను భారీగా పెంచడం సరికాదు. ఇప్పుడున్న లోక్‌సభ సీట్లు 543 కాస్తా.. 816కి పెరుగుతాయని హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సీట్ల కేటాయింపుల్లో కూడా ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉంది. లోక్‌సభ స్థానాల పరంగానూ, ఇటు రాష్ట్రాల పరంగానూ ఎంపి, ఎమ్మెల్యే సీట్లు పెరగడం ఓ రకంగా రాజకీయ పార్టీలకే తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు. రాజకీయంగా మహిళలు ఎదగాలన్నది, పరిపాలనలో భాగస్వామ్యం కావాలన్న విషయంపై ఎవరికీ వ్యతిరేకత లేదు. రాజకీయాల్లో ధనబలం, కండబలం నిరోధించాలంటే మహిళలను రాజకీయాల్లోకి తీసుకుని రావాల్సిందే. ఆ విషయంలో మహిళకు ఆర్థిక స్వేచ్ఛను కూడా ఇవ్వాల్సిందే. ఆస్తిలో హక్కులు కల్పించాల్సిందే. ఒకవేళ గెలిచినా.. మహిళల్ని తమ ఆలోచనలకు తగ్గట్టుగా పనిచేయనివ్వాలి. సామాజిక, ఆర్థిక పరంగా మహిళలు చైతన్యవంతంగా ఉంటే మంచి సమాజాం ఏర్పడుతుంది. సీట్ల పెంపు వల్ల పెద్దగా ప్రయోజనం లేదు. మహిళా కోటాను అమలు చేయడం కోసం సీట్లు పెంచాలనుకోవడం సరికాదు. అందువల్ల ఉన్న సీట్లలో 33శాతం అమలు చేయడమో లేదా, ఇపుడు 542ను 200కు పెంచడమో సబబుగా ఉంటుంది. ఏకంగా 816కు పెంచడం దేశంపై ముఖ్యంగా పన్నులు కట్టే ప్రజలపై భారం మోపడమే అవుతుంది.

# సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

**కోటి పరిహారం హామీ ఇచ్చి మరచిన సీఎం**
**మరోమారు మండిపడ్డ హరీష్ రావు**



**హైదరాబాద్, ఏప్రిల్17 (క్విక్ టుడే న్యూస్):** సిగాచి ప్రమాద బాధితులకు ఇచ్చిన హామీని కూడా నిలుపుకోలేక తన అసమర్థతను సీఎం రేవంత్ రెడ్డి మరోసారి చాటుకున్నారని బీఆరఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. నాడు కోటి రూపాయల సాయం అంటూ సిగాచి బాధితులను నమ్మబలికి అందులో సగం కూడా వారికి చేర్చని రేవంత్ రెడ్డి నయవంచనలో తనను మించినవారు లేరని నిరూపించుకున్నారని అన్నారు. ఆ పూటకు మాటలు చెప్పడం.. ఆ తర్వాత తాను చెప్పిన మాటలకే విలువ ఇవ్వక పోవడం రేవంత్ రెడ్డికే చెల్లిందని విమర్శించారు. సిగాచి పరిశ్రమ అగ్నిప్రమాదంలో 54 మంది అమాయక కార్మికులు ప్రాణాలు కోల్పోతే, ఆ బాధితుల కుటుంబాలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ.. మృతదేహాల సాక్షిగా ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారని తెలిపారు. కానీ ఇదంతా కంటితుడుపు చర్యే అని, బాధితులకు జరిగిన న్యాయం శూన్యమని ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంతో తేటతెల్లమైందని పేర్కొన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం కుమ్మక్కై పరిహారం లెక్కల్లో చేస్తున్న మోసం అంతా ఇంతా కాదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో సమర్పించిన అధికారిక లెక్కల ప్రకారం, 54 మంది బాధితులకు కలిపి ఇప్పటివరకు చెల్లించిన రూ. 24.51 కోట్లను విభజించి చూస్తే, ఒక్కో కార్మికుడి కుటుంబానికి సగటున అందిన పరిహారం కేవలం రూ. 45.40 లక్షలు మాత్రమే అని తెలిపారు. అంటే ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కోటి రూపాయల పరిహారంలో ఇంకా ఒక్కో కుటుంబానికి దాదాపు రూ. 54.60 లక్షల చొప్పున, మొత్తంగా రూ. 29.48 కోట్ల బకాయిని ఈ ప్రభుత్వం ఎగ్గొట్టి బాధితులను నట్టేట ముంచిందని మండిపడ్డారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ పేద బాధిత కుటుంబాలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఇక్కడ మరో మోసం దాగుందని విమర్శించారు. యాజమాన్యం తాము 40 నుంచి 42 లక్షలు ఇస్తున్నామని కోర్టుల ముందు ఒప్పుకుందని చెప్పారు. అసలు నిజమేంటంటే, వారు సొంతంగా ఇచ్చిన 25 లక్షలకు.. కార్మికులు చనిపోవడం వల్ల చట్టబద్ధంగా వారికి రావాల్సిన పీఎఫ్, ఈఎసఐ, లైఫ్ ఇన్సూరెన్స్ డబ్బులను కూడా కలుపుకుని ఈ లెక్కలు చూపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, యాజమాన్య అమానవీయతకు, దిగజారుడుతనానికి పరాకాష్ట అని మండిపడ్డారు. అంతేకాదు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన కార్మికుల వైద్య ఖర్చులను కూడా ఈ అరకొర పరిహారంలోనే కోత విధించడం దారుణమని అన్నారు. ఇక ప్రమాదంలో కాలి బూడిదై ఆచూకీ దొరకని 8 మంది కార్మికుల కుటుంబాలను డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పించుకున్న దుర్మార్గ ప్రభుత్వం ఇది అని విమర్శించారు. ఇది కేవలం ఒక ప్రమాదం కాదు, యాజమాన్యం నిర్లక్ష్యంతో జరిగిన సామూహిక హత్య అని హరీశ్‌రావు అన్నారు. ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాలు గాలి కొదిలేశారని విచారణలో ఆధారాలతో సహా స్పష్టంగా తేలిందని చెప్పారు. బాధితుల పక్షాన హైకోర్టులో కేసు వేసి, న్యాయస్థానం మొట్టికాయలు వేస్తే తప్ప పోలీసులు కదల లేదని హరీశ్‌రావు తెలిపారు. తూతూ మంత్రంగా ఎండీని అరెస్టు చేయడం, వెంటనే ఆయన బెయిల్ మీద బయటకు వచ్చేలా పరోక్షంగా సహకరించడం చూస్తుంటే.. ప్రభుత్వానికి, కంపెనీ యాజమాన్యానికి మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందాలు ఏమిటో అర్థం అవుతూనే ఉందన్నారు. ఆనాడు మృతదేహాల సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం, పీఎఫ్, ఈఎసఐ డబ్బులతో సంబంధం లేకుండా ప్రతి బాధిత కుటుంబానికి కోటి రూపాయల పరిహారం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పదేళ్లు అధికారంలో ప్రజలను ఎందుకు కలవలేదు

**ఇప్పుడే పాదయాత్ర చేయాలని ఎందుకనో**
**కేటీఆర్‌పై విమర్శలు గుప్పించిన కవిత**
**ప్రజాసమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తాం**
**జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**హైదరాబాద్, ఏప్రిల్17 (క్విక్ టుడే న్యూస్):** పదేళ్లు బీఆరఎస్ అధికారంలో ఉందని.. పాదయాత్ర చేస్తానని మాజీ మంత్రి కేటీఆర్ (ఐaTఫీ) ఇప్పుడు ఎందుకు అంటున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ఆయన ఎందుకు ప్రజల్లోకి పోలేదని నిలదీశారు.ప్రజా సమస్యలను పరిష్కరించేది అధికార పార్టీనేనని.. అందుకే కాంగ్రెస్‌ను టార్గెట్ చేశానని కవిత తెలిపారు. ఆయా సమస్యల ఆధారంగా బీఆరఎస్‌పైన కూడా మాట్లాడుతానని అన్నారు. పరిగిలో రైతు దీక్షకు మద్దతు ఇచ్చేందుకు వెళ్తున్నానని చెప్పి.. హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ అయ్యారని తెలిపారు. ఆ సమయంలో హరీశ్‌రావు ఫోన్ చేస్తే పోలీసులు ఆయన ఇంటికి వచ్చి హౌస్ అరెస్ట్ చేశారని విమర్శించారు. హరీశ్‌రావు పరిగిదాకా కూడా పోలేదని ఎద్దేవా చేశారు. తాము పరిగి వెళ్లి రైతులకు మద్దతుగా దీక్షలో పాల్గొన్నామని స్పష్టం చేశారు. పోలీసులు తమను అరెస్టు చేశారని.. రైతులకు మద్దతుగా తాము నిలిచామని తెలిపారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఏ విధంగానైతే పోరాటం చేశామో...అదే విధంగా పరిగిలో కూడా పోరాటం చేశానని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా పోరాటం చేస్తానని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని వర్గాలకు అధికారం రావాలన్నదే తన ధ్యేయమని వ్యాఖ్యానించారు. అందరికీ అధికారమని మాట్లాడుతారని.. దీనిని ఆచరణలోకి తీసుకురావాలని తాను ప్రారంభించాకే తనకు కష్టాలు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి పెట్టబోయే పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, సీపీయూఎసఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ మద్దతు ఇచ్చారని తెలిపారు. శుక్రవారం జాగృతి కార్యాలయంలో కవితను పలువురు కలిశారు. ఆమెను కలిసిన వారిలో సీపీయూఎసఐ కేంద్ర కమిటీ కార్యదర్శి కోదండం, రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, దళిత బహుజన రాజ్యాధికార కన్వీనర్ గుడిపల్లి రవన్న, మారోజు వీరన్న సహచరులు కిషన్ నాయక్ సహా పలువురు నాయకులు ఉన్నారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. ప్రతి కష్టాన్ని పాఠంగా భావిస్తూ.. సామాజిక తెలంగాణ సాధించే వరకు పోరాటం చేస్తానని కవిత స్పష్టం చేశారు. సర్వోదయ తెలంగాణ తన లక్ష్యమని.. అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. మారోజు వీరన్న అనుచరుల మద్దతు ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు. తమతో మారోజు వీరన్న అనుచరులు కలవటమంటే ఇక తమను ఆపే శక్తే లేదని పేర్కొన్నారు. ఏదైనా శని ఉంటే.. అది తొలగిపోవడం కోసమే తాను వారణాసి వెళ్లి పూజలు చేశానని ప్రస్తావించారు. తాను పెట్టే పార్టీ సక్సెస్ కావాలని కోరుకున్నానని తెలిపారు. బీఆరఎస్‌కు చెందిన కొందరు మాజీ ఎమ్మెల్యేలు తనను కలిశారని.. పేర్లు మాత్రం తాను బయటకు చెప్పనని అన్నారు. ప్రజా సమస్యలపై బీఆరఎస్‌ను ముందుగా టార్గెట్ చేశానని తెలిపారు. తనను ఆ పార్టీ సస్పెండ్ చేసిందని కవిత ప్రస్తావించారు.



## అందుబాటులోకి శాస్త్రీపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి

**ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, ఏప్రిల్17 (క్విక్ టుడే న్యూస్):** హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలక అడుగుపడింది. నగరంలో మరో ఆర్‌వోబీ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. శుక్రవారం శాస్త్రిపురం రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణానికి జీహెచఎంసీ 71 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. సుమారు 490 మీటర్ల పొడవుతో, నాలుగు లైన్లలో ఫ్లై ఓవర్ జీహెచఎంసీ నిర్మించింది. జీహెచఎంసీ, సౌత్ సెంట్రల్ రైల్వేల సమన్వయంతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. శాస్త్రిపురం ఫ్లై ఓవర్ అందుబాటులోకి రావడంతో మైలార్ దేవ్‌పల్లి నుంచి ఫలక్‌నుమా మార్గంలో ప్రయాణం సులభతరం అయింది. ఉద్దమ్‌గడ్డ రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద ఏర్పడే ట్రాఫిక్ జామ్‌కు చెక్ పడనుంది. ప్రయాణ సమయం కూడా చాలా వరకు తగ్గనుంది. ఈ ఫ్లై ఓవర్ ద్వారా మైలార్‌దేవ్‌పల్లి, వట్టెపల్లి, ఫలక్‌నుమా, ఆర్టీసీ బస్ డిపో ప్రాంతాల మధ్య కనెక్టివిటీ మెరుగుపడింది.

## రెండో రోజూ నల్లదుస్తులతో పార్లమెంట్‌కు డీఎంకే సభ్యులు

**ఆదరాబాదరాగా చట్టాలను తేవడంపై కనిమొళి అభ్యంతరం**



**న్యూఢిల్లీ, ఏప్రిల్17:** మహిళా రిజర్వేషన్ అమలు, లోక్‌సభ సీట్ల పెంపు బిల్లులపై పార్లమెంటులో రెండోరోజు చర్చ ప్రారంభమైంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ సభ సాగుతోంది. ప్రభుత్వ తీరుపై మరోసారి ప్రతిపక్షాలు మండిపడ్డాయి. సభలో చర్చ జరుగుతుండగా మహిళా రిజర్వేషన్‌పై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారని ఆక్షేపించాయి. కేంద్ర ప్రభుత్వం తీరుపై డీఎమ్‌కే ఎంపీ కనిమొళి మండిపడ్డారు. డిఎంకె ఎంపిలు వరుసగా రెండోరోజూ నల్లదుస్తులతో సభకు హాజరయ్యారు. హోం మంత్రి అమిత్ షా పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని ఈ సందర్భంగా కనిమొళి అన్నారు. రోజుల వ్యవధిలో బిల్లులు ఆమోదింపచేసుకోవాలనే ప్రయత్నంలో రాజకీయ లెక్కలు కనిపిస్తున్నాయని అన్నారు. ఇది అసలైన సమాఖ్య స్ఫూర్తి కాదని అన్నారు. రాష్ట్రాల హక్కులను ఈ ప్రభుత్వం గుర్తించట్లేదని అన్నారు. ఢిల్లీ సార్ల కోసమే రాష్ట్రాలు ఉన్నట్టు కేంద్రం వ్యవహరిస్తోందని అన్నారు. కేంద్రం చర్యలపై మండిపడ్డారు. డీలిమిటేషన్‌కు మహిళా రిజర్వేషన్ బిల్లు బందీగా మారిందని అన్నారు. ఈ వ్యవహారాన్ని డీలిమిటేషన్‌తో లంకె పెట్టకూడదని అన్నారు. మహిళా బిల్లుకు అభ్యంతరం లేదని, కేవలం డీలిమిటేషన్ విషయంలోనే ఇంత తొందరెందుకని ప్రశ్నించారు. కావాలంటే ఉన్న సీట్లతోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.

### తీన్మార్ మల్లన్నని మర్యాదపూర్వకంగా

## కలిసిన జనగామ జిల్లా అధ్యక్షులు

### కట్ల సదానంద ముదిరాజ్



**జనగామ, ఏప్రిల్ 17(క్విక్ టుడే న్యూస్):**

భువనగిరి యాదాద్రి జిల్లా ఆలేరు లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ తీన్మార్ మల్లన్న ని మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ జిల్లా అధ్యక్షులు కట్ల సదానంద ముదిరాజ్ వారికి శాలువా కప్పి మెమొంటో అందించి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు గడ్డం కృష్ణ ప్రధాన కార్యదర్శి ఊదరి సతీష్ జట్టు పోయిన నరేష్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బబ్బులు జలీల్ తదితరులు పాల్గొని వారిని ఘనంగా సన్మానించారుద

## మత్స్యకారుల అభివృద్ధి నమూనాకు అంతర్జాతీయ గుర్తింపు- ఎల్ వి రమణ ముదిరాజ్



**నల్గొండ ఏప్రిల్ 17 (క్విక్ టుడే న్యూస్)**

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం మత్స్య, సహకార రంగాల్లో సాధిస్తున్న ప్రగతి నేడు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని బిజెపి రాష్ట్ర నాయకులు ఎల్ వి రమణ ముదిరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇటీవల ఫిలిప్పీన్స్‌లో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో భారత ప్రతినిధులు మన దేశపు మత్స్యకార సహకార నమూనాలను వివరించడం గర్వకారణమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెల్లడించిన ముఖ్య అంశాలు గ్లోబల్ మోడల్ మన దేశంలోని మత్స్యకార సొసైటీలు,పనితీరును చూసి ఫిలిప్పీన్స్ వంటి దేశాలు భారత నమూనాను అనుసరించడానికి ఆసక్తి చూపుతున్నాయి.సంక్షేమ పథకాలు: కేంద్రం అందిస్తున్న బీమా, వడ్డీ రాయితీ, మౌలిక సదుపాయాల కల్పన వల్ల మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి.నీలి విప్లవం: 'బ్లూ ఎకానమీ' ద్వారా మత్స్యకారులను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం కృషి చేస్తోంది.అంతర్జాతీయ స్థాయిలో భారత అభివృద్ధి నమూనాకు గుర్తింపు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రతి మత్స్యకారునికి చేరేలా తాము నిరంతరం కృషి చేస్తామని ఎల్ వి రమణ ముదిరాజ్ పునరుద్ఘాటించారు.

## మంచి నీళ్లు దొరకని గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం

### ముడుపుల మత్తులో ఆబ్కారి శాఖ




**హాలియా ఏప్రిల్ 17 (క్విక్ టుడే న్యూస్)**

అనుముల మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను మాట్లాడుతూ.హాలియా సర్కిల్ లో ఉన్న అన్ని గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్నా పర్యవేక్షణ మరిచి ఆబ్కారీ శాఖ అధికారులు మాత్రం ముడుపుల కోసం కక్కుర్తి పడి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నా కొన్ని సందర్భాల్లో కల్తీ మద్యం దొరికినా వైన్స్ షాపుల యాజమాన్యానికి తలొగ్గి వారు ఇచ్చే ముడుపుల కోసం కక్కుర్తి పడి డబ్బులను వెనకేసుకుంటున్నారని అంతర్గతంగా, బాహాటంగా చర్చ జరుగుతున్నప్పటికీ ఆబ్కారీ శాఖ అధికారులు మాత్రం మాకేం సంబంధం లేదు అన్నట్లు వ్యవహరిస్తున్నారని అలాగే దసరా పండుగ సందర్భంగా హాలియా సర్కిల్ లో ఉన్న అన్ని బెల్ట్ షాపుల దగ్గర ఒక వెయ్యి నుండి రెండు, మూడు వేల రూపాయలు వసూలు చేస్తున్నారని , గ్రామాలలో రైడింగ్ పేరుతో ధనర్జనే ధ్యేయంగా బాధితుల వద్ద ముక్కు పిండి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని, తక్షణమే ఆబ్కారీ శాఖ అధికారులు వైన్స్ పర్మిట్ రూమ్లల్లో కనీస వసతులు లేవని మరియు పర్మిషన్ లేని పర్మిట్ రూమ్లను సీజ్ చేయాలని, గ్రామాలలో బెల్ట్ షాప్ యజమానులు ప్రతి క్వార్టర్ పైన 30 నుండి 50 రూపాయలు ఎక్కువ వసూలు చేస్తున్నారని, రాత్రి వేలల్లో అర్ధరాత్రి వరకు మద్యం అమ్ముతున్నారని పేద ప్రజలు, యువకులు మద్యానికి బానిసలై, అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు,జిల్లా కలెక్టర్, ఆబ్కారీ శాఖ సూపరింటెండెంట్ గారిని కలిసి త్వరలో పూర్తి వివరాలు అందజేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లికెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు దొంతల నాగార్జున, దోరేపల్లి మల్లయ్య,మేకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వ కుటుంబ సర్వే అశాస్త్రీయం

### మాదిగల సంఖ్యను తక్కువ చూపిన ప్రభుత్వం

### ఎమ్ ఎల్ ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వీరదాసు వెంకటరత్నం

**తొర్రూరు ఏప్రిల్ 17(క్విక్ టుడే న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వే అశాస్త్రీయమని, ఈ సర్వే రిపోర్ట్ లో మాదిగల జనాభాను తక్కువ చేసి చూపించి అన్యాయం చేశారని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు వీరదాసు వెంకటరత్నం ఆరోపించారు.డివిజన్ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో శుక్రవారం మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ.....రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వే రిపోర్టు పూర్తిగా లోప భూయిష్టమని, మెజారిటీ కులాల సంఖ్యను తక్కువ చూపేలా రిపోర్టు ఉందన్నారు.

రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గ జనాభా 36 లక్షలుగా చూపారని, 2011 సర్వేలో 33 లక్షలు గా చూపారన్నారు.రెడ్డి సామాజిక వర్గ జనాభా 2011 సర్వేలో 4 లక్షలు ఉండగా, ప్రస్తుత సర్వే రిపోర్టులో 17 లక్షలుగా చూపారన్నారు. 4 లక్షలు ఉన్న రెడ్డిలు... ప్రస్తుత సర్వేలో 13 లక్షలు పెరిగి 17 లక్షల జనాభాగా మారారని, 2011 లో 33 లక్షలు ఉన్న మాదిగలు .... 2026 సర్వేలో కేవలం 3 లక్షలు మాత్రమే పెరిగినట్లు చూపడం పూర్తిగా అసంబద్ధమన్నారు.ప్రస్తుత రిపోర్టు ప్రకారమైనా మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సి ఉందని, కానీ కేవలం 9 శాతానికి ప్రభుత్వం పరిమితం చేసిందన్నారు. అదే కోవలో బీసీ కులాల జనాభాను సైతం తగ్గించి చూపారని, ఆ వర్గాలకు అన్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తుందన్నారు.ఎస్సీ వర్గీకరణ అమలు పేరుతో మాదిగలను మోసం చేస్తున్నారని, సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా మాదిగల జనాభా గణాంకాలను ప్రకటించినప్పటికీ, వాటికి అనుగుణంగా రిజర్వేషన్లు ఇవ్వకుండా తగ్గించడం దురుద్దేశపూరిత చర్య అని ఆరోపించారు.రాష్ట్రంలో నిర్వహించిన కులగణన శాస్త్రీయంగా జరగలేదని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలన్నారు.14 లక్షల మాలలకు 5 శాతం రిజర్వేషన్ ఇస్తూ, 36 లక్షల మాదిగలకు కేవలం 9 శాతం మాత్రమే కేటాయించడం విడ్డూరమని ఎద్దేవా చేశారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 16(4) ప్రకారం సమానత్వం,సామాజిక న్యాయం పాటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు.ఉద్దేశపూర్వకంగా జరిగిన ఈ లోపాన్ని సవరించాలని,తిరిగి శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఘనపురం రామకృష్ణ,జెల్ల భాస్కర్, బొర్ర కుమారస్వామి,బాషిపంగు వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల శ్రీధర్ గౌడ్, మాలోతు సంతోష్ నాయక్, ధర్మారపు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# అంకితభావంగల ఉపాధ్యాయుడు రాయలు

**తొర్రూరు ఏప్రిల్ 17(క్విక్ టుడే న్యూస్)**

అంకితభావంగల ఆదర్శ ఉపాధ్యాయుడు రాయలు అని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు.స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు తాళ్లూరి రాయలు ఇటీవల అకాలంగా మృతి చెందగా శుక్రవారం డివిజన్ కేంద్రంలో బాధిత కుటుంబాన్ని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ ప్రతినిధులు పరామర్శించారు. సతీమణి సరస్వతి, కుమారుడు శరత్ చంద్రను పరామర్శించి మండలంలోని ఉపాధ్యాయుల సహకారంతో రూ.1,10,500 లక్షల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ...పేద బిడ్డల అభ్యున్నతికి



పాటుపడిన అంకితభావం గల ఉపాధ్యాయుడు రాయలు అని, అనారోగ్య సమస్యలు వెంటాడుతున్న సెలవు పెట్టకుండా పాఠశాలకు హాజరయ్యేవాడని గుర్తు చేశారు. పేద బిడ్డల మోముల్లో విద్యా వెలుగులు ప్రసరింప చేయాలని కలలుగన్న ఆదర్శ ఉపాధ్యాయుడు రాయలు అని కొనియాడారు. మృతుడి కుటుంబానికి విద్యాశాఖ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు అందే విధంగా సహకరిస్తామని హామీనిచ్చారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు తుమ్మ వెంకటేశ్వర్లు, జెల్లా లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పులి ముత్తిలింగం, జనార్ధన్ కొలుపుల శ్రీనివాస్ చంద్రమౌళి రఫీ, కృష్ణ, రమేష్, నాగ మల్లయ్య, సురేందర్, చైతన్య, యాకయ్య, మల్లేష్, భాస్కర్, రమేష్, దర్గా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### కుల గణన నివేదిక ప్రకారం మాదిగల జనాభా

# శాతానికి తగినట్టుగా 10 నుండి11% రిజర్వేషన్లు కేటాయించాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ

**జనగామ, ఏప్రిల్ 17(క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ఏకైక కులం మాదిగలు మాత్రమే అని, మా జనాభా 10% నుండి 11% ఉందని ఎస్సీ వర్గీకరణలో కూడా మాకు అంతే వాటా కేటాయించాలని మంద కృష్ణ మాదిగ గతంలో లేవనెత్తిన ప్రశ్నలు సంపూర్ణ న్యాయమని కుల గణన రిపోర్ట్ తో స్పష్టం అయిందని, పెరిగిన జనాభాకు తగ్గట్టుగా అన్ని రకాల ప్రభుత్వ నియామకాల్లో 11% వాటా మాదిగలకు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు.జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక విజయ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ అధ్యక్షత ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన నివేదికలో మాదిగల జనాభా 10.3 % గా తేలిందని దానికి అనుగుణంగా ఎస్సీ వర్గీకరణలో 10 నుండి 11% రిజర్వేషన్లు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తీసుకువచ్చే సమయంలోనే 9% రిజర్వేషన్ వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుందని మంద కృష్ణ మాదిగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అయినా రేవంత్ రెడ్డి ఆనాడు న్యాయం చేయలేకపోయారు. ఇప్పుడు వచ్చిన తమరి అధికారిక కుల గణన రిపోర్ట్ ద్వారా మాదిగల జనాభా శాతం గణంకాలతో సహా బుజువైందని, ఇప్పుడైనా రేవంత్ రెడ్డి వైఖరిలో మార్పు తెచ్చుకొని న్యాయం చేయాలని అన్నారు.కుల గణన రిపోర్ట్ లో జనాభాలో మాదిగలు ప్రథమ స్థానంలో ఉన్నట్లుగానే దినసరి కూలీ పని చేసుకునే వారిలో, అలాగే భూమి లేని నిరుపేదలు అత్యధికంగా ఉన్న వారిలో కూడా మాదిగలే ప్రథమ స్థానంలో ఉన్నారు. ఇది మాదిగల పేదరికాన్ని, సామాజిక వెనుకబాటుతనాన్ని సూచిస్తుందని అన్నారు. గత 80 ఏళ్ల కాలంలో మాదిగలలో ఉన్న పేదరికాన్ని తొలగించడానికి ఏ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో పని చేయలేదని అన్నారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలలో ఉన్న పేదరికాన్ని తొలగించడానికి తగిన సంక్షేమ పథకాల్ని ప్రవేశ పెట్టాలని, ప్రభుత్వ భూములను మాదిగలకు పంచాలని డిమాండ్ చేశారు.అంతేకాదు సామాజిక ఆర్థిక వెనుకబాటుతో పాటు తెలంగాణలో రాజకీయ వెనుకబాటు కూడా గురైంది మాదిగలేనని అత్యధిక జనాభా కలిగిన మాదిగలు శాసనమండలి లో , లోక్ సభ లో,రాజ్యసభలో, నామినేటెడ్ పోస్టులో ఒక్కరు కూడా లేరని, ఈ అన్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని, అన్యాయాన్ని సరిదిద్దుకునేలా భవిష్యత్తు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు మంద కృష్ణ మాదిగ జనాభా ప్రకారం మాదిగలకు 11% శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే ముఖ్యమంత్రి మెప్పు కోసం కొంత జాతి ద్రోహులు మాదిగ మేధావుల ముసుగులో 9% రిజర్వేషన్లను స్వాగతించి తీరని అన్యాయం చేశారని అన్నారు.అలాంటి ద్రోహులకు కుల గణన రిపోర్ట్ చెంప పెట్టు లాంటిదని



అన్నారు.మాదిగల జనాభా శాతానికి కన్న తక్కువ శాతం రిజర్వేషన్లు రావడాన్ని స్వాగతించిన ద్రోహులు ఇప్పుడు మాదిగ ప్రజలకు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు.కీలక ఘట్టంలో జాతికి వెన్నుపోటు పొడిచి తీరని ద్రోహం చేసిన వాళ్లకు జాతి గురించే మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు.ద్రోహం ఎప్పటికైనా ఓడిపోతుందని సత్యమే ఎప్పటికైనా గెలిచి తీరుతుందని అన్నారు.జాతికి ద్రోహం చేసిన వాళ్లకు జాతి గురించి మాట్లాడే అర్హత ఇకపై లేదని అన్నారు. తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో బలమైన నిర్మాణాత్మక శక్తిగా ఎదగడానికి మరింత సంఘటితం కావాలని అన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహాత్మ జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాలను రెండు సంవత్సరాల పాటు నిర్వహించడానికి నిర్ణయం తీసుకుందని , అందుకోసం ప్రధానమంత్రి చైర్మన్ గా 126 మందితో కమిటీ ఏర్పాటు చేసిందని, ఆ కమిటీలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను సభ్యుడిగా నియమించడం జరిగిందని, అందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఇది మాదిగలు ఇచ్చిన గుర్తింపు, గౌరవంగా బావిస్తామని అన్నారు.ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. దేశంలో మొదటిగా మహాత్ముడిగా నిలిచిన పులే సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారుఈ విలేకరుల సమావేశంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పైసా రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు గువ్వల రవి మాదిగ, వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిర్రు నగేష్, వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బోట్ల మహేష్, నాయకులు గుర్రం శ్యాంసన్, బక్క మారయ్య, కంతి రాము, దండు ఉమేష్, జేరిపోతుల రఘు, గడ్డం నాగరాజు, తుడం సందీప్ తదితరులు పాల్గొన్నారు.



RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

శనివారం18 ఏప్రిల్ 2026 quicktodaynews.com



### అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**జనగామ, ఏప్రిల్ 17(క్విక్ టుడే న్యూస్):**

జనగామ పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్లో మజ్జిగ పంపిణీ చేసిన ఎం శృతి, హైదరాబాద్ వాస్తవ్యులు జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు చూసి తన వంతు సహకారంగా ఈరోజు మజ్జిగ పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారుఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు మజ్జిగ పంపిణీ చేసిన ఎం శృతి కి ధన్యవాదాలు తెలియజేశారు ప్రతి ఒక్కరు ఎండ తీవ్రత దృశ్య ఆకలితో ఉన్నవారికి నిరాశ్రయులకు అనాధలకు నిరుపేద కుటుంబాలకు మంచినీరు అన్నదానం పండ్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకోవాలని కోరారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి,ఎండి అప్రోజ్, చిక్కుడు నాగేష్, నారదాసు రవి సిద్దిరాల చందు పిట్టల కృష్ణ ,బింగి నరసింహులు, నవీన్, తదితరులు పాల్గొన్నారు

### రైస్ మిల్లర్లు ధాన్యం

## అన్లోడింగ్ వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్**





**నల్గొండ ఏప్రిల్ 17 (క్విక్ టుడే న్యూస్)**

నల్లగొండ జిల్లాలో రబీ ధాన్యం అన్ లోడ్ ను రైస్ మిల్లర్లు వేగవంతం చేయాలని జిల్లా క లెక్టర్ బి. చంద్రశేఖర్ అల్టి మేటం జారీ చేశారు.శుక్రవారం అ యన తన ఛాంబర్ లో జిల్లాలోని రైస్ మిల్లర్లు, ధాన్యం సేక రణకు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులతో స మావేశం నిర్వ హించారు. కొనుగోలు కేంద్రాలకు రబీ ధాన్యం పెద్ద ఎత్తున వస్తున్నం దున రైస్ మిల్లర్లు జాప్యం చేయ కుం డా మిల్లులకు వచ్చిన ధాన్యా న్ని వెనువెంటనే అన్ లోడ్ చేసకోవాలని ఆదేశించారు.వివిధ కారణాలతో మిల్లుల వద్ద లారీలు అన్లోడ్ కాకుండా నిలిచిపో కూడదన్నారు. రబీ ధాన్యం సేకరణ లో మిల్లర్లు రైతుల పక్షాన నిలబడి వారికున్న పూర్తి సామర్థ్యంతో వచ్చి న ధాన్యాన్ని వచ్చినట్లు అన్ లోడ్ చేసుకోవాలని కోరా రు. జిల్లా లో ఇప్పటివరకు కొనుగోలు కేంద్రా లలో సుమారు 3 లక్షల మెట్రిక్ ట న్నుల ధాన్యం ఉందని, మరో 15 రోజుల్లో మరో 3 లక్షల మెట్రిక్ ట న్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉ న్నందున మిల్లర్లు పూర్తి సామర్థ్యం తో పని చేయాల్సిన అవ సరం ఉం దని చెప్పారు.తాలు, లారీలు తదితర కారణాల తో ఎలాంటి కొర్రీలు విధిం చకుండా ధాన్యాన్ని దించుకోవాలని, ఈ విషయంలో రైతుల కు పూర్తి సహకారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి నోటి ఫైడ్ లారీలను ఏర్పాటు చే యమని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ను ఆదేశించారు. ఈ విషయంలో మిల్లర్లతో పాటు, కొనుగోలు కేంద్రాల నిర్వా హకులు సహకరించాలన్నారు.ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో ఉ న్న ధాన్యాన్ని మిల్లులకు పంపిం చేందుకు పూర్తిస్థాయిలో లారీలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుం టామని తెలిపారు. మిల్లర్ల సమ స్యలను సానుకూలంగా పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటా మని, బ్యాంకు గ్యారెంటీ, మిల్లర్ అగ్రి మెంటు సమర్పించని మిల్లర్లు తక్షణమే ఇవ్వాలని ఆదేశించారు.ధాన్యం సేకరణలో ఎట్టి పరిస్థితు లలో రైతులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించవద్దని ఆయన తెలిపారు. అధిక ఉష్ణోగ్రత లు, వర్ష సూచన లను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేం ద్రాలకు వచ్చిన దాన్యం తడ వకుండా, పాడవకుండా ముం దు గానే కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొ నుగోలు కేంద్రా ల నిర్వహకులు ధాన్యం లోడింగ్ లో ఒకే వెరైటీని మాత్రమే లోడ్ చే సి పంపించాలని, “ఏ” గ్రేడ్ ధా న్యం తో కామన్ వెరైటీలు కలిపి పంపిం చకూడదని చెప్పా రు.ఇప్పటివరకు ఆయా మిల్లుల వారి గా దిగుమతి చేసుకున్న ధాన్యం వి వరాలపై నివేదిక ఇవ్వాలని జిల్లా పౌర సరఫ రా ల అధికారిని కలెక్టర్ ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన వా రం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ధాన్యం అన్ లో డింగ్ వేగవంతం చేయాలని చెప్పారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీని వాస్, రబీ ధాన్యం సేకరణ పై మిల్ల ర్లకు పలు సూచనలు చేశారు. పౌర సరఫరాల జిల్లా అధికారులు వెంక టేశం, రామ్ పతి నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవ ణ్, డిఆర్డి ఓ శేఖర్ రెడ్డి, డిసిఓ పత్యా నాయ క్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

### మిషన్ భగీరథ కార్మికుల

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి.**



**శివ్వంపేట, ఏప్రిల్ 17 (క్విక్ టు డే న్యూస్):**

శివ్వంపేట మండల కేంద్రం లో మిషన్ భగీరథ కార్మికుల మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని.ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడుతూ భూరత్నమ్మ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ సంస్థలో మిషన్ భగీరథ కార్మికులు దాదాపుగా వందమంది కార్మికులు పనిచేస్తున్నారని వీరికి 5 నుంచి 6 నెలలుగా వేతనాలు పెండింగులో ఉన్నాయని,ఉన్న వేతనలు కూడా జీవో నెంబర్ 11 ప్రకారం ఇవ్వడం లేదు అన్ని,వేతనలు జీవో ప్రకారం కార్మికుల అడిగితే బెదిరింపులకు గురి చేస్తూ విధుల నుండి తొలగిస్తున్నారని, ఐద,ఆరు నెలల నుండి వేతనాలు లేకుండా కార్మికుల కుటుంబాలు ఎలా గడుస్తాయని ఆయన అన్నారు. ఇచ్చే వేతనలలో కూడ వ్యత్యాసాలు ఉన్నాయని, కార్మికుల అందరికీ పెండింగ్ లో ఉన్న వేతనాలను చెల్లించాలని ,జీవో నెంబర్ 11 ప్రకారం వేతనాలు పెంచాలని, ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యాలను కార్మికులకు అందరికీ కల్పించాలని, అలాగే పెట్రోల్ అలవెన్స్ ను, ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నర్సింలు, స్వామి, మల్లేష్,అశోక్,పోచయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# తేజస్వి సూర్య బొమ్మ దహనం

**-తెలంగాణ పై విషం చిమ్ముతున్న బీజేపీ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత**

**నల్గొండ ఏప్రిల్ 17(క్విక్ టుడే న్యూస్)**



నిన్న పార్లమెంట్లో కర్ణాటక ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్ విభజనతో పోల్చాడాని నిరసిస్తూ నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో ఎంపీ దిష్టిబొమ్మ దహనం చేశారు.నల్గొండ పట్టణంలో క్లాక్ టవర్ వద్ద కాంగ్రెస్ నేతలు నల్ల రిబ్బన్లతో నిరసన చేపట్టి అనంతరం తేజస్వి సూర్య దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ ఆనాడు చైర్మన్ సోనియా గాంధీ 4 కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిందని 60 సంవత్సరాల కలను సాకారం చేసి ప్రజాసామ్య పై గౌరవం పెంచిన దేవత అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ నష్టం పోయిన ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఏర్పాటును చేసిన మానవత వాది అని ఆయన కొనియాడారు.నేడు బీజేపీ తెలంగాణ పై విషం చిమ్ముతుందని అనేక మంది బలిదానాలు,పోరాటాలు, త్యాగాలను అవహేళన చేస్తున్న బిజెపి తెలంగాణలో భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గాల పునర్ విభజనపై సీఎం రేవంత్ రెడ్డి లేవనెత్తిన వాటిపై సమాధానాలు చెప్పలేక మోడీ, అమిత్ షా కుట్రలు



చేస్తున్నారని ఆరోపించారు. దక్షిణ భారతదేశం పై బిజెపి చూపిస్తున్న సవతి తల్లి ప్రేమపై రేవంత్ రెడ్డి లేవనెత్తిన అంశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని అన్నారు. మహిళా బిల్లు ముసుగులో బిజెపి కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ చర్చను పక్కత్రోవ పట్టిస్తుందన్నారు. తెలంగాణ గడ్డ పై పుట్టిన బీజేపీ నేతలు నోరు మొదపటం లేదని వారు తెలంగాణ ద్రోహులన్నారు. తెలంగాణలో బిజెపి గద్దెలు కూలుతాయని హెచ్చరించారు. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై మోదీ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నేతలు ఎండి ముంతాజ్ అలీ,పేరిక వెంకటేశ్వర్లు,జిల్లాపల్లి పరమేశ్,నోముల జనార్ధన్,కోమటిరెడ్డి అంజి రెడ్డి,చింతమల్ల వెంకటయ్య,వేముల గోపీనాథ్,పగుళ్ళ రాజు,చర్లపల్లి గౌతమ్,మేకల సాగర్ రెడ్డి,అంబల హరీష్,పల్లా రవి తేజ, కాటం వెంకన్న , బోడ అరుణ్,ఇందనూరి శ్రీను,పేరిక అంజయ్య,ఈధ శేఖర్, ఎండీ అజీజ్, ఎండీ ఫిరోజ్,వినీత్, సన్నీ, కౌశిక్,జశ్వంత్, శరత్ తదితరులు పాల్గొన్నారు

### కొత్తగూడెంలో జరుగు రైతు సంఘం

## రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయండి

**జనగామ, ఏప్రిల్ 17(క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణ వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభంపై సమరశంఖం పూరించడానికి, రైతాంగ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభలు ఏప్రిల్ 23, 24, 25 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనన్నాయి. ఈ చారిత్రాత్మక మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా రాష్ట్ర రైతాంగాన్ని, ప్రజలను తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాపర్తి సోమయ్య భూక్య చందు నాయక్ పిలుపునిచ్చారు.

ప్రజాసంఘాల కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అధ్యక్షత వహించగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో మహాసభల పోస్టర్లను ఈరోజు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదు. ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు,



పాలకుల నిర్లక్ష్యం మరోవైపు రైతన్నను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ నేపథ్యంలో గడిచిన మూడేళ్లలో జరిగిన పోరాటాలను సమీక్షించుకోవడానికి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడానికి ఈ 3వ మహాసభలు ఒక వేదిక కానున్నాయి. పండించిన ప్రతి గింజకూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ అమలు కాకపోవడం, బ్యాంకుల వేధింపులపై చర్చ జరుగుతుందని అన్నారు. పోడు సాగుదారులకు హక్కు పత్రాల పంపిణీలో జరుగుతున్న జాప్యంతో అటవీ అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అసలైన సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడాలని అన్నారు.మొదటి రోజు (ఏప్రిల్ 23) ప్రారంభ సభలో జాతీయ రైతు నాయకులు పాల్గొని ప్రసంగిస్తారు. దేశవ్యాప్త రైతు ఉద్యమ అనుభవాలను, ప్రస్తుత రాజకీయ, ఆర్థిక పరిణామాలను వివరిస్తారు. గత మూడేళ్లలో జిల్లాలు, మండలాల వారీగా జరిగిన ఉద్యమాలపై నివేదిక సమర్పించబడుతుంది. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, కార్పొరేట్ శక్తుల చొరబాటుపై చర్చాగోష్ఠులు జరుగుతాయి. మూడవ రోజు రాబోయే మూడేళ్ల కాలానికి చేపట్టబోయే ఉద్యమాలకు రూపకల్పన చేస్తారు. రైతు సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేసేందుకు సరికొత్త రాష్ట్ర నాయకత్వాన్ని ఈ సందర్భంగా ఎన్నుకుంటారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మోకు కనకారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శులు బెల్లంకొండ వెంకటేష్, బచ్చు శ్రీలత గండి అంజయ్య జిల్లా కమిటీ సభ్యులు మోకు భవాని ఎడబోయిన రవీందర్ రెడ్డి మంద చంద్రమౌళి రాయపురం బిక్షపతి మచ్చ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఆర్యభట్ట స్కూల్ ‘సీబీఎస్ఈ’ గుర్తింపు

**తొర్రూరు విద్యాక్షేత్రంలో మరో మైలురాయి**

**అఫిలియేషన్ నంబర్ 3630662 కేటాయింపు**

**హర్షం వ్యక్తం చేసిన పాఠశాల కరస్పాండెంట్ మధుకర్ రెడ్డి**

**తొర్రూరు ఏప్రిల్ 17(క్విక్ టుడే న్యూస్)**

పట్టణంలోని కేంద్రం లోని విద్యా రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది.మహబూబాబాద్ రోడ్డులో ఉన్న ప్రముఖ విద్యాసంస్థ ‘ఆర్యభట్ట స్కూల్’ కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) గుర్తింపు లభించింది. ఈ మేరకు ఢిల్లీలోని సీబీఎస్ఈ బోర్డు నుంచి అధికారికంగా అనుమతులు మంజూరైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మధుకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

?జాతీయ స్థాయి ప్రమాణాలతో బోధన గత రెండు రోజుల క్రితమే పాఠశాలకు అఫిలియేషన్ సర్టిఫికేట్ అందిందని, 3630662 నంబర్ను బోర్డు కేటాయించిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతానికి తొమ్మిదవ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో సీబీఎస్ఈ సిలబస్ను బోధిస్తామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి పదవ తరగతికి పొడిగిస్తామని వెల్లడించారు.స్థానిక విద్యార్థులకు జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలను చేరువ చేయాలనే లక్ష్యంతోనే



ఈ గుర్తింపు సాధించినట్లు ఆయన వివరించారు.?అత్యాధునిక వసతులే నిదర్శనంపాఠశాలలో ఉన్న విశాలమైన తరగతి గదులు,అత్యాధునిక సైన్స్ ల్యాబ్లు,కంప్యూటర్ సెంటర్లు, విశాలమైన క్రీడా మైదానంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందాన్ని పరిగణనలోకి తీసుకుని బోర్డు ఈ అనుమతులు ఇచ్చినట్లు యాజమాన్యం తెలిపింది.తొర్రూరు లాంటి డివిజన్ కేంద్రంలో సీబీఎస్ఈ పాఠశాల అందుబాటులోకి రావడం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని ధీమా వ్యక్తం చేశారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నీలకుర్తి రోజా,వైస్ ప్రిన్సిపాల్ రామ్మూర్తి, ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య భేషరతుగా క్షమాపణలు చెప్పాలి

**60 ఏండ్ల తెలంగాణ ఆకాంక్షను అవమానపరిచిన బీజేపీ**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**

**ఉప్పల్ డిపో వద్ద తేజస్వి సూర్య దిష్టిబొమ్మ దహనం**

**మేడిపల్లి, ఏప్రిల్17 (క్విక్ టుడే న్యూస్):**

ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పల్ డిపో ధర్నా చౌక్ వద్ద పార్లమెంట్ లో తెలంగాణ విభజనను పాకిస్థాన్ తో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ విభజనను భారత్--పాకిస్తాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ వ్యాఖ్యలను ఆయన అత్యంత బాధ్యతారాహిత్యంగా, అవమానకరంగా, అగౌరపరుస్తూ,తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించేలా ఉన్నవని,తెలంగాణ రాష్ట్రం అనేది దశాబ్దాల పాటు సాగిన పోరాటాలు, త్యాగాలు, ఆత్మ బలిదానాలు,ప్రజాస్వామ్య ఉద్యమాల ఫలితంగా ఏర్పడింది.అటువంటి చారిత్రక మరియు రాజ్యాంగబద్ధమైన ప్రక్రియను భారత్--పాకిస్తాన్ విభజన వంటి బాధాకరమైన మరియు హింసాత్మక ఘటనతో పోల్చడం వాస్తవాలకు విరుద్ధమే కాకుండా అత్యంత అవమానకరం అని తెలియజేయడం జరిగింది. తెలంగాణ నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీల మౌనశీ దేనికి సంకేతం అని, ఇంకా గుజరాత్ వారికి బానిసలుగా ఉంటారా? అని అడుగుతున్నాం. “తెలంగాణ గౌరవాన్ని అవమానించినప్పుడు వారికి సిగ్గు అనిపించదా? మాట్లాడే ధైర్యం కోల్పోయారా?” అని ప్రశ్నిస్తున్నాం. ఇది బీజేపీ తెలంగాణ ఉద్యమాన్ని తక్కువ చేసి చూసిన మొదటి సందర్భం కాదని ప్రజల ముందు తెలంగాణ ఏర్పాటుకు క్రెడిట్ తీసుకుంటామని చెప్పుకుంటున్న బీజేపీ నాయకులు, రాష్ట్ర గౌరవాన్ని కాపాడాల్సిన సమయంలో మాత్రం వెనకడుగు వేస్తున్నారని,కావున తేజస్వి సూర్య తక్షణమే తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం, ఇలాంటి సందర్భాల్లో రాష్ట్రంలోని ప్రజాస్వామ్య శక్తులు, రాజకీయ పార్టీలు మరియు ప్రజాసంఘాలు ఇలాంటి అవమానకర వ్యాఖ్యలను ఖండించి, తెలంగాణ గౌరవం మరియు చరిత్రను రక్షించేందుకు ఐక్యంగా నిలవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షుడు హరీష్, కృష్ణ, శ్రీహరి, సిద్దు, చింటూ, గోపి ,అరవింద్ ,మహేష్, ఆకాష్, విక్రమ్, ప్రవీణ్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
శనివారం18 ఏప్రిల్ 2026
quicktodaynews.com


# వినతి పత్రం అందజేత



**శివ్వంపేట, ఏప్రిల్ 17 (క్విక్ టు డే న్యూస్):**

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కు అందజేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.

# ఆర్థిక సాయం అందజేత



**శివ్వంపేట, ఏప్రిల్ 17 (క్విక్ టు డే న్యూస్):**

శివ్వంపేట మండల కేంద్రంలో బిక్య తండా కు చెందిన సభావత్ సర్దార్ అనారోగ్యం కారణం వల్ల మృతి చెందడం జరిగింది ఆ విషయాన్ని తాండ వసుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆ కార్యకర్త కుటుంబానికి పరామర్శించి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారుపబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ ఆ కార్యకర్త కుటుంబానికి ఎల్లవేళలా ఆదుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో తండా సర్పంచ్ విజయ నాయక్ నాయక్ ఉపసర్పంచ్ సుమన్ గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ నాయక్. సురేష్ నాయక్ లాలూ నాయక్ రాజేందర్ నాయక్ తాండవాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో

# ప్రత్యేక పూజలు.!

**ముఖ్య అతిథిగా**

**తెలంగాణ స్టేట్ రిటైర్డ్ డిజిపి జితేందర్ దంపతులు!!**



**శివ్వంపేట, ఏప్రిల్ 17 (క్విక్ టు డే న్యూస్):**



శివ్వంపేట మండల కేంద్రంలో నిర్మితమైన శ్రీ భగలాముఖి శక్తిపీఠం. భారత దేశ నలుమూ లల ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి శ్రీ భగలాముఖి శక్తి పీఠం అమ్మవారి యొక్కవి శిష్టలు తెలు సుకొని అనేక మంది భక్తులు ప్రతినిత్యం ప్రజలు భారీ సంఖ్యలో ప్రతినిత్యం అమ్మవారిని దర్శించుకోవడం కోసం రావడం జరుగుతుంది.అమ్మవారి ప్రీతి పాత్రమైన రోజుఅమావాస్య కావడం సందర్భంగా శ్రీ భగలాముఖి అమ్మవారి వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి సన్నిధిలో వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలునిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ స్టేట్ రిటైర్డ్ డిజిపి జితేందర్ దంపతులు విచ్చేశారు. అమ్మవారి ప్రాంగణంలోని యాగశాలలో వేద పండితుల ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున యజ్ఞం పాల్గొనగా ఆలయ ట్రస్టు చైర్మన్ ఉపాసకులు బ్రహ్మశ్రీ శాస్త్రుల లక్ష్మి వెంకటేశ్వరశర్మ పండితులు భగలాముఖి అమ్మవారికి మహా మంత్రహవనం మహాపూజ అర్చన పంచామృతలతో అభిషేకం హరిదార్చన హవనం పూర్ణాహుతితో విశేష పూజలు చేశారు.వచ్చిన భక్తులకు పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి యొక్క విశేషాలు తెలియజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.అమావాస్య సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కీర్తిశేషులు పబ్బ రామమ్మ అంజయ్య గుప్త వారి స్మారకార్థం కుటుంబ సభ్యులు పబ్బ స్వరూప రమేష్ గుప్త అన్నదాన కార్యక్రమాన్ని వచ్చిన భక్తులకు అన్నప్రాసద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నరేందర్ గౌడ్, సి ఐ రంగ కృష్ణ,శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, నర్సాపూర్ ఎస్సై రంజిత్ రెడ్డి, శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,మరియు స్థానిక గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ ముదిరాజ్, ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మరియుపీఎంజి యువసేన సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.


# కబ్జాకు గురవుతున్న వాగును కాపాడండి

**వినతి పత్రం అందజేసిన తుడం దెబ్బ నాయకులు వరస శ్రీనివాస్.**

**రంగం లోకి దిగిన రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు.**

**పినపాక ఆర్ సీ ఏప్రిల్ 17,( క్విక్ టు డే న్యూస్).**

మణుగూరు పట్టణానికి చెందిన పాత కాలం నాటి వాగు బ్రిడ్జిని కొందరు అక్రమంగా చేశారని తెలుస్తోంది.మణుగూరు పట్టణంలో ఎన్నో ఏళ్ల నాటి సహజ సిద్ధమైన వాగును కొందరు కబ్జా చేశారన్న నేపంతో ఆదివాసి సంఘాలు నాయకులు కబ్జాకు గురవుతున్న వాగును దెబ్బ నాయకులు వరస శ్రీనివాస్ బృందం పర్యటించి పరిశీలించారు. పాతకాలంనాటి బ్రిడ్జి ఆనవాళ్లు లేకుండా కబ్జాకు గురి చేయాలని చూసే వారిని వదిలిపెట్టమని ఈ సందర్భంగా హెచ్చరించారు. కబ్జాకోరుల విషయంలోఅధికారులు చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదని తుడుం దెబ్బ నాయకులు వరస శ్రీనివాసరావు హెచ్చరించారు. అదే విధంగా వాగు కు సంబంధిత సర్వే నంబర్లు, మ్యాపులు కావాలని రెవెన్యూ శాఖ అధికారులను కోరినట్లు తెలిపారు. వాగును కబ్జా చేయకుండా కాపాడాలని ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కు వినతి





పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో అధికారులు సానుకూలంగా స్పందించి వెంటనే కబ్జాకు గురవుతున్న వాగును ఇరిగేషన్ శాఖ జే ఇ సాయి తేజ, రెవెన్యూ శాఖ అధికారులు రంగంలోకి దిగి పరిశీలించినట్లు తెలిపారు.

## వ్యవసాయ కార్మిక సంఘం

# జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**ఉపాధి హామీ పెండింగు కూలి డబ్బులు వెంటనే చెల్లించాలి**

**శివ్వంపేట, ఏప్రిల్ 17 (క్విక్ టు డే న్యూస్):**

శివ్వంపేట మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం మాట్లాడుతూ మే 17 18న శివ్వంపేట జరగబోయే తొమ్మిదవ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం కేంద్ర బిజెపి ప్రభుత్వం చట్టాన్ని స్కీమ్ గా మార్చడం వలన రెండు పూటలా ఫోటో విధానాన్ని తీసుకురావడం వలన ఉపాధి హామీ పథకం పూర్తిగా చాతికిల పడ్డదని అన్నారు . మెదక్ జిల్లాలో 4 లక్షల మందికి కూలీలుకు ఉపాధి హామీ పథకాన్ని వరం లాంటిదని నమ్ముకుని జీవిస్తున్నారు . నోటికాడి బొక్కను లాక్కున్నట్టు ఉపాధి పథకాన్ని స్కీముగా మార్చి పేదలకు కూలీలకు దూరం చేసిందని అన్నారు. ఇప్పటికే మూడు నెలల ఉపాధి హామీ కూలీ డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో పేదలకు సంక్షేమ పథకాల్లో మొండిచేయి చూపిస్తున్నారని అన్నారు పెన్షన్ పెంపు కొత్త పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్ల పథకం కౌలు రైతుల భరోసా పథకం మహిళలకు 2500 చేయూత పథకం డ్వాక్రా గ్రూప్ మహిళలకు పెండింగ్ ఇన్సూరెన్స్ డబ్బులు ఇలాంటి సమస్యలు జిల్లాలో అనేక భూ సమస్యలు ప్రతి సోమవారం కలెక్టర్ గ్రీవెన్సల్లో 60% సమస్యలు భూ సమస్యలే వస్తున్నాయని అన్నారు కానీ. అధికారులు సమస్యలు పరిష్కరించడంలో విఫలమైతున్నారని మండిపడ్డారు . జిల్లాలోని పేద బడుగు బలహీన వర్గాల కార్మికకర్షగా సమస్యలపై ఈ జిల్లా మహాసభ లు వేదిక కానుందని అన్నారు . ఈ వేదికలో జిల్లాలోని సమస్యలపై చర్చించి పోరాటాలకు ప్రణాళిక వేసుకోవడం జరుగుతుందని అన్నారు. కావున జిల్లాలోని ప్రతి గ్రామం నుండి జిల్లా మహాసభకు



పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి . వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కుమార్ వసంత రాములు నర్సింలు శంకర్ ప్రభాకర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## పరవాడ పీఎస్‌లో..

# ఒక్కో కేసుకు ఒక్కో రేటు ఫిక్స్?

**పోలీసులు "లంచాల రేటు కార్డు" దందా?**

**న్యాయం కోసం వెళ్తే... జేబు ఖాళీ చేస్తున్నారన్న ఆరోపణలు!**

**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో. (క్విక్ టుడే న్యూస్):**

అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రంలోని పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న పరిణామాలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ యంత్రాంగంలో కొందరు సిబ్బంది లంచాల వసూళ్లకు అలవాటు పడి "సెటిల్మెంట్ వ్యవస్థ" నడుపుతున్నారన్న ఆరోపణలు గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. గ్రామంలో చిన్న గొడవలు, కుటుంబ తగాదాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలతో స్టేషన్‌కు వెళ్లే బాధితుల వద్ద కేసు నమోదు చేయాలంటేనే డబ్బులు అడుగుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. "డబ్బు ఇస్తేనే పని" అన్నట్టుగా వ్యవహారం నడుస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

**లంచం ఇవ్వకపోతే ఫిర్యాదు పక్కన పడేస్తున్నారట!**

స్థానికుల మాటల ప్రకారం, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చిన వెంటనే కేసు నమోదు చేయాల్సిన బదులు "ముందు ఖర్చులు చూసుకోండి" అంటూ సూచనలు చేస్తున్నారని తెలుస్తోంది. డబ్బులు ఇవ్వని వారిని నిర్లక్ష్యం చేయడం, దరఖాస్తును పెండింగ్‌లో పెట్టడం, తిరిగి తిరిగి పిలిపించి వేధించడం జరుగుతోందని బాధితులు ఆరోపిస్తున్నారు/. ఒక్కో కేసుకు ఒక్కో రేటు" అన్న ప్రచారం లిగ్రామంలో ప్రస్తుతం వినిపిస్తున్న మాట ఒక్కటే -- "ఒక్కో కేసుకు ఒక్కో రేటు ఫిక్స్". కొంతమంది మధ్యవర్తుల ద్వారా రాజీ పేరుతో సెటిల్మెంట్ చేయించి, దానికి కమిషన్‌లు వసూలు చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. చట్టం కన్నా డబ్బుకే విలువ పెరిగిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**మధ్యవర్తుల రాజ్యం నడుస్తోందా?**




పోలీస్ స్టేషన్ చుట్టూ కొందరు వ్యక్తులు తిరుగుతూ "ఇంత ఇస్తే పని అయిపోతుంది" అంటూ బాధితులకు సూచనలు ఇవ్వడం, కేసు తీవ్రత తగ్గించడం, రాజీ చేయించడం వంటి పనులు జరుగుతున్నాయన్న ఆరోపణలు గ్రామంలో కలకలం రేపుతున్నాయి. న్యాయం నేరుగా పోలీస్ స్టేషన్‌లో జరగాల్సిన బదులు, మధ్యవర్తుల చేతుల్లో వ్యవహారం నడుస్తోందన్న అనుమానాలు బలపడుతున్నాయి.

స్టేషన్‌కే వెళ్లడానికి జనం భయపడుతున్నారు.. పరవాడలో ప్రజల్లో మరో పెద్ద భయం కూడా పెరిగింది. "లంచం ఇవ్వకపోతే తప్పుడు కేసులు బనాయించి ఇబ్బంది పెడతారు" అన్న ప్రచారం ఊరంతా వ్యాపించిందని స్థానికులు చెబుతున్నారు. ఈ పరిస్థితితో ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లడానికే వెనుకాడుతున్నారని సమాచారం.

# కంచనపల్లి పిఏస్ సి ఎస్ సెంటర్‌ను పరిశీలించిన ఆర్డిఓ అశోక్ రెడ్డి

**.ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది ఉండొద్దు**

**.ఎటువంటి సమస్యలు ఉన్న రైతులతో కలిసి పరిష్కరించుకోవాలి**

**నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 17**

యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా కంచనపల్లి పిఎసిఎస్ సి సెంటర్ ను శుక్రవారం నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చెశారు. కొనుగోలు ఏర్పడుతున్న సమస్యలను సెంటర్ నిర్వహికులు కంచర్ల అనంత రెడ్డి నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు



ధాన్యం కొనుగోలులో వేగవంతం చేయాలని అన్నారు. పాడి విక్రయంలో ఎటువంటి సమస్యలు ఉన్న త్వరగా పరిష్కరించుకొని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సకాలంలో దాన్యం సేకరించాలని నిర్వాహకులకు, మిల్లర్లకు సూచించారు. సెంటర్ వద్ద మౌలిక వసతులు మంచినీరు రైతులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. దాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బంది ఉండదని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు.

RNI NO : TELTEL/2023/86487
# క్విక్ టుడే
CINEMA
# QUICK TODAY
quicktodaynews.com




## `చిరాగ్ పాశ్వాన్`తో ఎలాంటి రిలేషన్ లేదు
### క్లారిటీ ఇచ్చిన నటి కంగనా రనౌత్

కంగనా రనౌత్, చిరాగ్ పాశ్వాన్ ఆ ఇద్దరూ ఇప్పుడు ఫుల్ బిజీ అయ్యారు. పబ్లిక్ ఈవెంట్స్‌లో తరుచూ కనిపిస్తున్నారు. దీంతో కొందరు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. ఆ ఎంపీలు ఇద్దరూ రొమాంటిక్ రిలేషన్‌లో ఉన్నారా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ వి□డియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫిల్మ్ స్టార్ , ఎంపీ కంగనా రనౌత్ క్లారిటీ ఇచ్చారు. ఆ రూమర్స్‌కు ఆమె చెక్ పెట్టారు. చిరాగ్ పాశ్వాన్ కేవలం ఫ్రెండ్ మాత్రమే అని ఆమె చెప్పారు. తమ మధ్య రొమాన్స్ లేదని కంగనా పేర్కొన్నది. తమ మధ్య చాన్నాళ్ల పరియం ఉందని, పదేళ్ల క్రితం ఇద్దరం కలిసి సినిమా తీశామని, ఒకవేళ తమ మధ్య ప్రేమాయణం సాగి ఉంటే, మాకు పిల్లలు పుట్టేవారని కంగనా రనౌత్ పేర్కొన్నది. పాశ్వాన్‌తో తన రిలేషన్ చాన్నాళ్ల నుంచి అలాగే ఉందన్నారు. ఒకవేళ తనకు రొమాన్స్ కావాలనుకుంటే, అది జరిగేదని, కానీ అలాంటిది ఏవి□ లేదని, అది కేవలం ఫ్రెండ్లీ పరిచయం మాత్రమే అని, అతను కూడా ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వచ్చాడని, అందుకే తమ మధ్య పరిచయం కాస్త చనువుగా ఉంటుందని ఆమె అన్నారు. 2011లో రిలీజైన మిలే నా మిలే హమ్ చిత్రంలో కంగనా, చిరాగ్ పాశ్వాన్ కలిసి నటించారు. తన్వీర్ ఖాన్ ఆ చిత్రాన్ని డైరెక్ట్ చేశారు. ఆ తర్వాత ఇద్దరూ రాజకీయాల్లో రాణించారు. కానీ కంగనా అడపాదడపా చిత్రాల్లో నటిస్తోంది. చివరిసారి ఆమె ఎమర్జెన్సీ చిత్రంలో యాక్ట్ చేశారు.



## టీవీ చుట్టూ అల్లిన పల్లెటూరి కథ

టీవీలు అప్పుడప్పుడే ఊళ్లలోకి ప్రవేశిస్తున్న 90వ దశకం నేపథ్యంలో తిమ్మరాజుపల్లి అనే పల్లెటూళ్లో జరిగే కథ ఇది. శివరాత్రి వచ్చిందంటే ఊరి వాళ్లంతా కలిసికట్టుగా చందాలేసుకుని పండగ ఘనంగా జరిపించడం.. ఆ సాయంత్రం అద్దెకి తెచ్చుకున్న టీవీలో కొత్త సినిమాలు చూసి ఆనందించడం పరిపాటి. అలాంటి ఊళ్లోకి తొలిసారి సొంతంగా ఓ టీవీ కొనుక్కుని తెచ్చుకుంటాడు రాజప్ప (ప్రదీప్ కొట్టె). ఎప్పుడైతే ఆ ఇంట్లోకి టీవీ వచ్చిందో.. అప్పటి నుంచి ఊరి వాళ్ల బుల్లితెర వినోదాలకు రాజప్ప ఇల్లు చిరునామాగా మారిపోతుంది. ఆ ఊళ్లో చిల్లర దొంగతనాలు చేస్తూ గడిపేసే సతీష్ (సాయితేజ్) కూడా టీవీ చూడటానికని వచ్చి.. రాజప్ప చెల్లి శారద (వేద జలంధర్)తో ప్రేమాయణం సాగిస్తుంటాడు. ఓసారి ఈ ప్రేమ విషయం రాజప్పకి తెలియడంతో పెద్ద గొడవ జరుగుతుంది. సతీష్‌ని తీవ్రంగా అవమానించడంతో.. 'ఏ టీవీని చూసైతే విర్రవీగుతున్నావో దాన్ని లేకుండా చేస్తాన'ని సవాల్ విసురుతాడు. సరిగ్గా అదే రాత్రి రాజప్ప ఇంట్లో టీవీ దొంగతనం జరగడంతో ఆ నింద సతీష్‌పై పడుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? నిజంగా ఆ టీవీని ఎవరెత్తుకెళ్లారు? తనపై నింద తప్పని నిరూపించుకునేందుకు సతీష్ ఏం చేశాడు? ఊరి పెద్దలిచ్చిన రెండు వారాల గడువు లోపల ఆ టీవీని.. అసలు దొంగల్ని తను కనిపెట్టాడా? లేదా? ఈక్రమంలో తనకెదురైన సవాళ్లేంటి? అన్నది మిగిలిన కథ. ఇప్పుడు అరచేతిలోకి వినోదాలు వచ్చేశాక టీవీ ప్రాధాన్యం ఎవరికీ పెద్దగా తెలియట్లేదు కానీ.. 80`90ల తరానికి టీవీ అంటే ఓ ఎమోషన్. బుల్లితెరతో పెనవేసుకున్న అనుబంధాలు.. దాని చుట్టూ అల్లుకున్న జ్ఞాపకాలు బోలెడన్ని. ఈ 'తిమ్మరాజుపల్లి టీవీ'తో ఆ జ్ఞాపకాల్ని.. ఆ అనుబంధాల్ని మరోసారి గుర్తు చేసే ప్రయత్నం చేశాడు దర్శకుడు మునిరాజ్. మలయాళ సినిమాల్లోలా చాలా సింపుల్ లైన్‌పై నడిచే చిత్రమిది. ఈ కథ ప్రధానంగా ఓ టీవీ దొంగతనం చుట్టూ తిరుగుతుంటుంది. సింగిల్ లైన్ కథలతో ప్రేక్షకుల్ని రెండు గంటల పాటు థియేటర్లలో కూర్చోబెట్టడం అంత తేలికేం కాదు. కథలో బలమైన డ్రామా పండినప్పుడే అది సాధ్యం. ఈ విషయంలో 'తిమ్మరాజుపల్లి టీవీ' పాసైంది. దర్శకుడు ఈ కథకి ఎలాంటి కమర్షియల్ హంగులు జోడించకుండా చాలా నిజాయితీగా తెరపై ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. ఆ ఊరివాళ్ల మనస్తత్వాల్ని.. అక్కడి సంస్క▦తి, సంప్రదాయాల్ని పరిచయం చేస్తూ కథని ఆరంభించిన తీరు బాగుంటుంది. నాయకానాయికల ప్రేమకథ ఎప్పుడైతే రాజప్పకి తెలుస్తుందో.. అక్కడి నుంచి కథలో సంఘర్షణ మొదలవుతుంది. ఇక తన ఇంట్లో టీవీ దొంగతనానికి గురైనప్పటి నుంచి కథ మరింత రసవత్తరంగా మారుతుంది. ఈక్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు ఫర్వాలేదనిపిస్తాయి. తెరపై కనిపించేదంతా కొత్త వాª`ళ్లైనా ప్రేక్షకులకు అదెక్కడా ఇబ్బందిగా అనిపించదు. నాయకానాయికలతో పాటు తెరపై కనిపించే ప్రతి పాత్రా సహజమైన నటనతో గుర్తుండిపోతుంది. ఎల్లమ్మ పాత్రతో ఇచ్చిన ట్విస్ట్ ఆకట్టుకుంటుంది. దర్శకుడు తాను అనుకున్న కథని నిజాయితీగా చెప్పడంలో విజయం సాధించాడు. దీన్ని పూర్తిగా ఓ పల్లెటూరిలోనే చాలా సహజంగా తెరకెక్కించారు. కిరణ్ అబ్బవరం నిర్మాతగా తొలి ప్రయత్నంలో చాలా తక్కువ బడ్జెట్‌లో ఆహ్లాదభరితమైన సినిమా చూపించగలిగారు. పాటలన్నీ కథలో భాగంగా ఉన్నాయి. నేపథ్య సంగీతం సినిమాకి మంచి ఫీల్‌ని జోడించింది. విజువల్స్ ఆకర్షణగా నిలుస్తాయి.


## సంక్రాంతికి వస్తున్నాం.. నాకెంతో ప్రత్యేకం

విక్టరీ వెంకటేష్ హీరోగా దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డులను స▦ష్టించడమే కాకుండా తాజాగా ప్రతిష్టాత్మక అవార్డును కూడా సొంతం చేసుకుంది. ముంబైలో జరిగిన ఇండియన్ నేషనల్ సినీ అకాడవిÖ అవార్డుల వేడుకలో అనిల్ రావిపూడి తెలుగు విభాగంలో 'ఉత్తమ దర్శకుడు' పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కెరీర్‌లో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా అత్యంత ప్రత్యేకమైనదని తెలిపాడు. కేవలం రూ.50 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి, పెట్టిన పెట్టుబడికి ఆరు రెట్ల లాభాలను తెచ్చిపెట్టడం ఒక దర్శకుడిగా తనకు ఎంతో సంత▦ప్తిని ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఈ సినిమాకు కమర్షియల్ సక్సెస్‌తో పాటు విమర్శకుల ప్రశంసలు మరియు జాతీయ స్థాయి అవార్డు దక్కడం పట్ల అనిల్ రావిపూడి హర్షం వ్యక్తం చేశారు.




## త్రివిక్రమ్‌తో ఎన్టీఆర్ మరో సినిమా

ఎన్టీఆర్ వరుసగా భారీ ప్రాజెక్టులతో తన ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడు. ఇప్పటికే స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన' అనే యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న తారక్, తన తదుపరి చిత్రాన్ని మాటల మాంత్రికుడు శ్రీనివాస్‌తో చేయనున్న విషయం తెలిసిందే. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన అరవింద సమేత వీర రాఘవ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింతగా పెరిగాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం ఆధ్యాత్మికత, కమర్షియల్ ఎలిమెంట్స్ మేళవింపుతో కూడిన విభిన్న కథాంశంతో తెరకెక్కనుంది. ముఖ్యంగా కుమారస్వామి నేపథ్యం ఉండబోతుందని, విజువల్ వండర్‌గా మలచడానికి త్రివిక్రమ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో ఆసక్తికర అంశం టైటిల్. సోషల్ విÖడియాలో వినిపిస్తున్న ప్రచారం ప్రకారం, ఈ చిత్రానికి 'గాడ్ ఆఫ్ వార' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారట. టైటిల్‌ను బట్టి చూస్తే, ఈసారి ఎన్టీఆర్‌ను మరింత ఉగ్రరూపంలో, శక్తివంతమైన పాత్రలో చూపించే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ రెండు సినిమాలకు సంబంధించిన కీలక అప్‌డేట్స్ రావొచ్చని ఫిలింనగర్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. ఒకే రోజు త్రివిక్రమ్ ప్రాజెక్ట్ అధికారిక ప్రకటనతో పాటు, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలోని 'డ్రాగన' నుంచి కూడా అప్డేట్ వచ్చే అవకాశం ఉందట. ఈ డబుల్ అనౌన్స్‌మెంట్స్ ఎన్టీఆర్ అభిమానులకు నిజమైన పండుగలా మారనుండడం ఖాయం.



**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com